
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 154 | హైదరాబాద్, ఆగష్టు 17 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# వ్యూహాలతో పార్టీలు రెడీ..!

హైదరాబాద్, ఆగస్టు 16,: ఏపీ కంటే ముందు తెలంగాణాలో రాబోతోంది ఎన్నికల సీజన్. అక్టోబర్ ముగిసేలోగా నోటిఫికేషన్ రావడం గ్యారంటీ. సో.. మరో మూడునెలలకు మించి గ్యాప్ లేదు. అందుకే యాక్షన్ ప్లాన్లు స్పీడప్ చేశారు. స్కెచ్చుల మీద స్కెచ్చులు గీస్తూ బుర్రల్ని అరగదీస్తున్నారు నేతలు. సడన్‌గా కార్యాచరణలోకి దిగేసిన మూడు ప్రధాన పార్టీలు.. ఓటర్లను కూడా ఎటెన్షన్‌లోకి తెచ్చుకున్నారు. మూడునెలలు.. మూడు పార్టీలు.. మూడో విజయం కోసం ఎదురుచూస్తున్న అధికార పార్టీ. తెలంగాణా యుద్ధరంగం సిద్ధమైనట్టే. మిగిలింది మూడే నెలలు.. పైగా ముక్కోణపు పోటీ.. ఎవరికెన్ని విన్నింగ్ ఛాన్సెస్ ఉన్నాయో అంతుబట్టని పరిస్థితి. ఎవరికి వాళ్లు ధీమా ప్రదర్శిస్తున్నా.. ఆదమరిస్తే అంతేసంగతులన్న అప్రమత్తాలూ ఉన్నాయి. అందుకే.. చదివిన థియరీ చాలు.. ఫైనల్‌గా ప్రాక్టికల్స్‌లోకి దిగేద్దాం రండి అంటూ మూడు పార్టీలూ ఎగ్జామ్ మూడ్‌లోకి వచ్చేశాయి.. మాంచి కిక్కిచ్చే గేమ్ ప్లాన్లు మొదలుపెట్టుకున్నాయి. అధికార పార్టీ ఐతే.. మాటల ఘాటు అమాంతం పెంచేసింది.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మీదైతే ప్రత్యక్ష యుద్ధాన్నే ప్రకటించింది బీఆర్ఎస్. ఇందుకోసం సోషల్ మీడియాను విరివిగా ఉపయోగించుకోవాలని డిసైడైంది. ఇచ్చిన వాగ్దానాల్ని నిలబెట్టుకోలేదంటూ కేంద్రంలో రూలింగ్ పార్టీని కార్నర్ చేస్తోంది గులాబీ పార్టీ. 'వంద అబద్ధాల బీజేపీ' పేరుతో ప్రగతిభవన్‌లో సీడీని, బుక్‌లెట్‌ని రిలీజ్ చేశారు కేటీఆర్. బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్లు క్రిశాంక్ మన్నె, దినేష్, సతీష్ రెడ్డి, జగన్మోహన్ సమకూర్చిన ఈ '100 అబద్ధాల బీజేపీ'తో మోదీ సర్కార్‌ని టార్గెట్ చెయ్యబోంది గులాబీ పార్టీ. మోదీ, అమిత్‌షాతో పాటు మిగతా బీజేపీ మంత్రులు ఆడి తప్పిన మాటల్ని ప్రస్తావిస్తూ తెలంగాణా ఓటర్లను తమవైపు తిప్పుకోవాలన్నది బీఆర్ఎస్ ఎత్తుగడ. అటు.. బీఆర్ఎస్ కూడా యుద్ధానికి సన్నద్ధం అవుతోంది.తెలంగాణాలో అధికారంలోకి




రావడమే లక్ష్యంగా మూడు దశల ఉద్యమానికి నాంది పలికింది కమలదండు. కేసీఆర్ హటావో-తెలంగాణ బచావో ఇదీ నినాదం. ఈ మేరకు పార్టీ ప్రణాళికను సైతం వెల్లడించింది. మొదటి విడతలో భాగంగా.. ఆగస్ట్ 16- పల్లె బాట, బస్తీ బాట, ఆగస్ట్ 17 బాధితులతో, దరఖాస్తుదారులతో మండల, డివిజన్ వారీగా ముట్టడి, ఆగస్ట్ 18 ప్రధాన రహదారుల్లో రాస్తారోకో, ధర్నా, ముట్టడి కార్యక్రమాలు చేపట్టనుంది. రెండో విడతలో భాగంగా.. ఆగస్ట్ 23 ? అధికార ఎమ్మెల్యేల ఘెరావ్, ఆగస్ట్ 24 ? మంత్రుల ఘెరావ్, ఆగస్ట్27 ? కలెక్టరేట్ల ముట్టడి, జైల్ భరో నిర్వహించనుంది. మూడో విడతగా సెప్టెంబర్ మొదటి వారంలో హైదరాబాద్‌లో మిలియన్ మార్చ్ నిర్వహించాలని నిర్ణయించింది బీజేపీ.ఎన్నికల ప్రణాళికలో భాగంగా టీ-పీసీసీ స్క్రీనింగ్ కమిటీ ప్రత్యేకంగా సమావేశమైంది. అత్యంత క్లిష్టంగా భావిస్తున్న అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను షురూ చేసింది. ఈనెల 18 నుంచే దరఖాస్తుల స్వీకరణ మొదలుపెట్టి.. ఆ తర్వాత వడబోత మీద ఫోకస్ పెట్టబోతోంది స్క్రీనింగ్ కమిటీ. జనరల్ స్థానాల్లో కూడా సామాజిక న్యాయం పాటించాలన్న డిమాండ్లను పరిశీలిస్తున్నారు. త్వరలో మరోసారి సమావేశమై అభ్యర్థుల ఎంపికపై ఒక అవగాహనకు వస్తుంది. ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్‌కు స్పష్టమైన విధానముందని, ఎస్సీ వర్గీకరణ వ్యక్తుల కోసం చేయబోమని మీడియాతో జరిగిన చిట్‌చాట్‌లో చెప్పారు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి. దామాషా ప్రకారం వర్గీకరణ ఎలా చేయాలో తమకు తెలుసన్నారు. రిజర్వేషన్లు పెంచుతాం..అందరికీ పంచుతాం.. ఎవరి బెదిరింపులకు భయపడేది లేదు అంటూ స్వీట్ వార్నింగులిచ్చారు రేవంత్.అటు.. చేవెళ్లలో ఈనెల 18న జరగాల్సిన కాంగ్రెస్ సభ వాయిదా 24కు వాయిదా పడింది. ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే హాజరయ్యే ఈ సభను విజయవంతం చేసేందుకు చేవెళ్ల నేతలతో కలిసి ఎక్సర్‌సైజ్ చేశారు పీసీసీ అధ్యక్షుడు. ఇండిపెండెన్స్ డే సందర్భంగా గాంధీభవన్‌లో స్పీచ్ ఇచ్చిన రేవంత్.. శ్రేణుల్ని సమాయత్తం చేశారు. 'తిరగబడదాం-తరిమికొడతాం' నినాదాన్ని సీరియస్‌గా తీసుకుని ముందుకెళుతోంది టీ-కాంగ్రెస్ పార్టీ.కానీ.. అధికార పార్టీ బీఆర్ఎస్ మాత్రం కాంగ్రెస్ పార్టీ తమకు పోటీయే కాదన్న ధీమాతో ఉంది. ఒక చేత్తో బీజేపీని, మరో చేత్తో కాంగ్రెస్ పార్టీని ఆటాడిస్తూ? హ్యాట్రిక్ కొట్టేది మేమే అనే భరోసా బీఆర్ఎస్ శిబిరంలో కనిపిస్తోంది. కామారెడ్డి జిల్లాలో పర్యటించిన కేటీఆర్.. విపక్షాల తీరును నేలకేసి బాదేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మీద వెర్బల్ ఎటాక్‌ని పీక్స్‌లో నడిపించారు.కౌంట్‌డౌన్ దగ్గర పడ్డంతో ఎవరికివాళ్లు స్పీడు పెంచి ఘాటు పెంచి కొంచెం నీటుగా మరికొంచెం నాటుగా అవతలి పార్టీల మీద దూకుడు మంత్రం ప్రయోగిస్తున్నారు. సో.. రాబోయే మూడునెలలూ.. తెలంగాణా పొలిటికల్‌గా వద్దన్నకొద్దీ మజా అన్నమాట.

# "సొంతింటి సంబురం"..

## ఐదు విడతల్లో 70వేల ఇళ్ల పంపిణీకి సర్కారు నిర్ణయం



హైదరాబాద్, : రాష్ట్ర రాజధాని శివారు ప్రాంతాల్లో నిర్మాణం పూర్తయిన 'డబుల్ బెడ్‌రూం' పథకం ఇళ్ల పంపిణీ ప్రక్రియను వారం, పది రోజుల వ్యవధిలోనే ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ దాదాపు పూర్తయింది. 5 విడతలుగా మొత్తం 70వేలకు పైగా ఇళ్ళను అర్హులైన పేద కుటుంబాలకు అందజేయనున్నట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి కేటీ రామారావు ప్రకటించారు.ఇందుకు సంబంధించి బుధవారం ప్రగతి భవన్‌లో నగరం నుచంఇ ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు వివిధ విభాగాల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన నేపథ్యంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ ప్రక్రియను జీహెచ్ఎంసీ మరింత వేగవంతం చేసిందని తెలిపారు.ఇప్పటికే 70 వేలకు పైగా ఇండ్లు నిర్మాణం పూర్తిచేసుకుని పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, అర్హులైన లబ్ధిదారులకు అందించే కార్యక్రమం వేగంగా నడుస్తుందని అధికారులు మంత్రులకు తెలియజేశారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వెరిఫికేషన్ పక్రియ కూడా దాదాపు పూర్తి కావొచ్చిందని తెలిపారు.

(మిగతా 2లో..)

# విపక్షాలది ఓట్ల బంధం...


## మనది పేగు బంధం: ఎమ్మెల్సీ కవిత



బోధన్ : వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి యాత్రకు పోయినట్లుగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే తెలంగాణలో రూ. 4వేల పెన్షన్ ఇస్తామని రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీపై స్పందిస్తూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ. 4వేల పెన్షన్ ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ అంటే మన ఇంటి పార్టీ అని అన్నారు. (మిగతా 2లో..)

## మోదీ మంత్రివర్గంలోకి ఆఫర్ రాలేదు..

## అవన్నీ వదంతులు: శరద్ పవార్



ముంబై: ప్రధాని మోదీ మంత్రివర్గంలో చేరాలంటూ తనకు ఎలాంటి ఆఫర్ రాలేదని మహారాష్ట్రకు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీఫ్ శరద్ పవార్ తెలిపారు. దీని గురించి వినిపిస్తున్నవన్నీ వదంతులేనని కొట్టిపారేశారు. ఎన్సీపీలో తిరుగుబాటు చేసి డిప్యూటీ సీఎం పదవిని చేపట్టిన అజిత్ పవార్, శరద్ పవార్ ఆగస్ట్ 12న పూణెలోని ఒక వ్యాపారవేత్త నివాసంలో రహస్యంగా కలుసుకున్నారు. సుమారు ఐదు గంటలపాటు వారిద్దరూ ఏకాంతంగా మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల కూటమి 'ఇండియా'కు శరద్ పవర్ దూరంగా ఉండాలని, బీజేపీతో కలువాలని, కేంద్ర మంత్రివర్గంలో చేరాలని శరద్ పవార్‌కు అజిత్ పవార్ సూచించినట్లుగా వార్తలొచ్చాయి.కాగా, మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ కూడా దీని గురించి ప్రస్తావించారు. శరద్ పవార్, అజిత్ పవార్ మధ్య జరిగిన రహస్య భేటీ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంలో కేబినెట్ పదవి కోసం శరద్ పవార్‌కు ఆఫర్ వచ్చినట్లుగా తనకు తెలిసిందన్నారు. ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' మూడో సమావేశం ముంబైలో జరుగనుండటంతో శరద్ పవార్ దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు.మరోవైపు తన గురించి వస్తున్న వదంతులపై శరద్ పవార్ బుధవారం స్పందించారు. బీజేపీలో చేరాలని కొందరు తనను బుజ్జగిస్తున్నట్లు తెలిపారు. అయితే తన పార్టీ బీజేపీలో చేరదని అన్నారు. ఎన్సీపీ రాజకీయ విధానానికి ఇది విరుద్ధమని చెప్పారు. (మిగతా 2లో..)

# భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు..

**నెలలోగా మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశం**



హైదరాబాద్, : రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు చేసేందుకు రోడ్లు, భవనాల శాఖ చర్యలు ప్రారంభించింది. గత నెలలో వారం రోజుల పాటు ఏకధాటిగా కురిసిన వర్షాలకు దాదాపు అన్ని జిల్లాలలో రోడ్లతో పాటు కల్వర్టులు సైతం తెగిపోయాయి. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంతో పాటు ఉమ్మడి వరంగల్, నల్లగొండ, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాలలో రహదారులకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు గుర్తించారు.దాదాపు 2వేల కిలోమీటర్లకు పైగా రహదారులు దెబ్బతిన్నట్లు గుర్తించారు. అలాగే, జాతీయ రహదారులకు సైతం భారీ నష్టం వాటిల్లింది. దీంతో ఈ రోడ్లపై ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ నేపథ్యంలో అధ్వానంగా మారిన రహదారులపై రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించింది. రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 2500 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది.ఈ నిధులతో ముందుగా కల్వర్టులు, రహదారులను మరమ్మత్తు చేయాలని నిర్ణయించింది. (మిగతా 2లో..)

జై భీమ్
మీరెంతో మీకంత - మేమెంతో మాకంత
రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు
అందువల్ల
అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే... అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న 1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు
మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?
శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

## మన ఊరు- మన బడి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 16, ప్రజాపాలన : ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పాఠశాలల్లో చేపట్టిన – అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో బెల్లంపల్లి, మందమర్రి, నెన్నెల, వేమనపల్లి, హాజీపూర్ మండలాల అసిస్టెంట్ ఇంజనీర్, డి.ఈ. లతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మన ఊరు – మన బడి కార్యక్రమం క్రింద జిల్లాలో మొదటి విడతలో 248 పాఠశాలలు ఎంపిక చేయడం జరిగిందని, ఈ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, వంట శాల, భోజనశాల, ప్రహారీగోడ, మూత్రశాలలు, శౌచాలయాలతో పాటు ప్రతి తరగతి గదిలో గ్రీన్ చాక్ బోర్డు, బెంచీల ఏర్పాటు ఇతర అభివృద్ధి పనులను చేపట్టి కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద కేటాయించబడిన పనులు త్వరగా పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న జిల్లాలో 5కె రన్ ను విజయవంతం చేయాలి



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 16 (ప్రజాపాలన, ప్రతినిధి) :భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 19న ఉదయం 6 గంటలకు జిల్లాలో ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో నిర్వహించనున్న 5కె రన్ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 2 నియోజకవర్గాల పరిధిలో నిర్వహించనున్న 5కె రన్ కార్యక్రమంలో ఎన్నికల అధకారులు, సహాయ ఎన్నికల అధికారులు, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి వర్ధంతి



చేవెళ్ల ఆగస్టు16, (ప్రజాపాలన ):మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దేవర పాండురంగారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి తత్తెల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు కంచర్ల ప్రకాష్ వర్రీ తులసి రామ్ విజయకుమార్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅందేరి మె ఏక్ చింగారి"అటల్ బిహారి,అటల్ బిహారీఆర్ ఎస్ ఎస్ ప్రచారక్ గా ఆయన జీవితం ప్రారంభించి, రాజకీయాలలో అత్యున్నత పదవి చేపట్టి, పాకిస్తాన్ లాంటి శత్రు దేశాలనూ గడగడలాడించాలని తెలిపారు. ఒక్క ఓటు ను అక్రమంగా కొనలేక తన ప్రభుత్వాన్ని తృణ ప్రాయంగా వదులుకున్న మహా నేత అని కొనియాడారు. మూడు సార్లు ప్రధాని పదవి చేపట్టి ఉత్తమ పార్లమెంటేరియన్ గా చరిత్ర సృష్టించిన మహా మేధావి తనకంటూ ఒక సొంతంగా ఇల్లు కూడా నిర్మించుకోని నిస్వార్థ నాయకుడు...నీవేనయా భారత మాత నిజమైన పుత్రునికీ ఇవే మా ఘనమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి , బిజెపి నాయకులు జి.వెంకట్ రెడ్డి , వెంకట్రామ్ రెడ్డి , కృష్ణ గౌడ్ , అడ్డేడ్ల శ్రీనివాస్ , అల్లాడ శ్రీనివాస్ రెడ్డి , చేగూరి ప్రవీణ్ రెడ్డి , అభిలాష్ బాబు , బండారి చంద్రశేఖర్ రెడ్డి , యర్రవల్లి అశోక్ , మల్గారి మధుకర్ రెడ్డి , గుర్రాల మహేశ్వర్ రెడ్డి , శేరి బాల్ రెడ్డి , చాకలి శ్రీనివాస్ ,చాకలి పాండు , జయసింహ రెడ్డి ,నల్ల నవీన్ రెడ్డి ,మహేందర్ రెడ్డి ,ఎన్ను శివారెడ్డి ,మైపాల్ రెడ్డి,శివ , రవి ,భీమయ్య ,కృష్ణ, శ్రావణ ,అత్తెలి జగదీశ్వర్ రెడ్డి మిర్జగూడ శ్రీనివాస్, అల్లాడ అభిషేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## జిల్లాలో జాతీయ భావం పెంపొందేలా గాంధీ చిత్ర ప్రదర్శన

మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 16, ప్రజాపాలన :విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే విధంగా ఈ నెల 14 నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని థియేటర్లలో ఉచితంగా ప్రదర్శిస్తున్న గాంధీ చిత్రాన్ని బుధవారం రోజున 3,758 మంది విద్యార్థులు తిలకించారని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 12 థియేటర్లలో గాంధీ చిత్రం ప్రదర్శించబడుతుందని, బెల్లంపల్లిలోని బాలాజీ పిక్చర్ ప్యాలెస్లో 293 మంది, రామకృష్ణ థియేటర్లో 347 మంది, జన్నారంలోని రాఘవేంద్ర థియేటర్లో 240 మంది, చెన్నూర్లోని శ్రీనివాస్ డి.టి.ఎస్. థియేటర్లో 242 మంది, మంచిర్యాలలోని శ్రీనివాస టాకీస్లో 930 మంది, ఎస్.వి.సి. లక్ష్మి మయూరి థియేటర్లో 56 మంది, ఎస్.వి.సి. లక్ష్మి థియేటర్ లో 415 మంది, ఎస్.వి.సి. మయూరి థియేటర్లో 231 మంది, వెంకటేశ్వర థియేటర్లో 445 మంది, నస్పూర్లోని తిరుమల థియేటర్లో 296 మంది, దేవి థియేటర్లో 263 మంది విద్యార్థులు చిత్రాన్ని తిలకించారు. భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర ప్రదర్శన జరుగుతుందని, విద్యార్థులను థియేటర్ ల వద్దకు ఉచితంగా తీసుకెళ్ళి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని, దేశ స్వాతంత్రం కోసం ఎంతో పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా వీక్షించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. 16 నుండి 24వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని, 20వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని తెలిపారు



## సుధాకర్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు16 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ మండలంలోని అంక్సాపూర్ గ్రామ నివాసి నిరుపేద దళితుడైన పోల్కర్ సుధాకర్ ను హత్య చేసిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ రావు మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం అంబేద్కర్ చౌక్ ఎదుట అంతరాష్ట్ర రహదారిపై ధర్నా నిర్వహించి, పోల్కర్ సుధాకర్ ను హత్య చేసిన దుండగుల దిష్టిబొమ్మలను దానం చేశారు. ఈ సందర్భంగా కేశవ్ రావు మాదిగ మాట్లాడుతూ దళితుడైన సుధాకర్ ఆటో నడుపుతూ క్రమశిక్షణగా ఉండేవాడని,అతనిని నమ్మించి మద్యం తాగించి, విచక్షణ గహితంగా చాకులతో కుడిచి, బ్లేడ్ తో కోసి, అతి కిరాతాంకంగా చంపి కొమరం భీం ప్రాజెక్టులో పడవేశారన్నారు. నరరూప రాక్షసులైన ఆటో డ్రైవర్లు జాంగిర్, సాయిలపై, హత్యా నేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగాలించి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 15 లక్షల ఎక్స్గ్రేషియా, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, కల్పించి, మూడు ఎకరాల సాగుభూమి మిక్సీ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. దేశములో ఎక్కడ చూసినా దళితులపై హత్యలు అత్యాచారాలు, దాడులు దౌర్జన్యాలు కుల దోషాలు భూకబ్జాలు, సజీవ దహనాలు నడిరోడ్డుపై అర్ధ నగ్నంగా ఊరేగింపులు, జరుగుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకువచ్చి ఇలాంటి నరహంతకులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి నాయకులు బాలాజీ మాదిగ, మహేష్ మాదిగ, యశోద,కళావతి, సుశీల శారద ఫలితాలు పాల్గొన్నారు.

## సిలిండర్ పేలి అగ్నిప్రమాదం

మేడ్చల్:మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పీర్జాదిగూడలోని శ్రీ సాయి నిలయంలో సెక్యూరిటీ ఉంటున్న గదిలో గ్యాస్ సిలిండర్ పేలి మంటలు పేలి చెలరేగాయి. ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. మంటలకు, భారీగా కమ్మిన పొగకు స్థానికులు భయభ్రాంతులకు గురైయారు. రెండు అంతస్తుల భవనం గ్రౌండ్ ఫ్లోర్ లో సెక్యూరిటీ సిబ్బందికి ఇచ్చిన గదిలో ఘటన జరిగింది. వెంటనే స్పందించిన స్థానికులు, డి ఆర్ ఏఫ్ బృందం, అగ్నిమాపక సిబ్బంది మంటలను చల్లార్చారు.

## నూతన ఓటు నమోదు కొరకు పూర్తి స్థాయి కార్యచరణ రూపొందించుకోవాలి




మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 16, ప్రజాపాలన :రాష్ట్ర వ్యాప్తంగా నూతన ఓటరు నమోదు కొరకు పూర్తి స్థాయిలో కార్యచరణ రూపొందించుకొని పకడ్బంధీగా అమలు చేసే విధంగా జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సంయుక్త ముఖ్య ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియ కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల సంవత్సరం అయినందున ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. 18 సం?లు నిండిన యువతీ, యువకులు, ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగుల ఓట్ల నమోదు కొరకు కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ఓటు నమోదు, ఓటు హక్కు వినియోగంపై చునావ్ పాఠశాలలు, ఎలక్ట్రో లిటరసీ క్లబ్స్, శిబిరాల నిర్వహణ ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ మాట్లాడుతూ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో నిర్ణీత సమయంలోగా పూర్తి చేసి ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఫొటో ఓటరు జాబితా రూపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 19న 5కె రన్ కార్యక్రమం విజయవంతం కొరకు జిల్లా అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, ఎన్నికల డి.టి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి, డ్వాక్రా గ్రూప్ సంఘాల సమావేశంలో అరిగెల బ్రదర్స్



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు16 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రం లోని మార్కెట్ యార్డ్ లో బుధవారం మండలం లోని స్త్రీ నిధి, డ్వాక్రా గ్రూప్ సంఘాల మహిళాల సమావేశం కు హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జడ్పీటీసీ ల జిల్లా ఫోరమ్ అధ్యక్షులు అరిగెల నాగేశ్వర్రావు, ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి కి తోడ్పాడత మన్నారు. రుణాలు సకాలంలో వస్తున్నయా, ఎంతమంది సభ్యులు ఉన్నారని అడిగి తెలుసుకొని మహిళలకు కావలసిన రుణాలపై ఈ సమావేశం లో చర్చించారు. ఈ కార్యక్రమం లో అంకుసాపూర్ సర్పంచ్ బలరాం, సుధాకర్, శ్రీనివాస్, సరస్వతి మరియు డ్వాక్రా గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 17, ఆగష్టు 2023

## ఆజాద్ హింద్ ఫౌజ్

# న్యాయ పోరాటం

ప్రసిద్ధి గాంచిన ఢిల్లీ ఎర్రకోటలో నిర్వహించబడ్డ రెండు విచారణలు, అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రాతిపదికగా జరిగినవి కాబట్టి, ప్రపంచ వ్యాప్తంగా అవి న్యాయకోవిదుల దృష్టిని ఆకర్షించాయి. అందులో మొదటిది 1858లో చివరి మొఘల్ చక్రవర్తి బహదుర్-షా-జఫర్ పై జరిగిన విచారణకాగా, రెండవది 1945 లో ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఏ) పోరాట యోధులపై జరిగిన విచారణ. ఇక మొదటి విచారణతో భారతదేశంలో మొఘల్ పాలన అంతం కాగా, రెండవ విచారణతో బ్రిటిష్ పాలన అంతం కావడం ఒక చారిత్రక విశేషం. ఏదేమైనా రెండు విచారణలు భారత దేశ చరిత్ర పుటల్లో ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. ఎర్రకోటన ఐఎన్ఏ విచారణ గురించి తెలుసుకొనే ముందు ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐఎన్ఏ) లేదా 'ఆజాద్-హింద్-ఫౌజ్' గురించి తెలుసుకోవలసిన అవసరమున్నది. అది రెండవ ప్రపంచ యుద్ధ సమయం. ప్రపంచంలోని పెక్కు దేశాలు, మిత్రరాజ్యాలుగా, అక్షరాజ్యాలుగా విడిపోయి పోరాటం చేస్తున్నాయి. అమెరికా, బ్రిటన్ దేశాలు మిత్రరాజ్యాలు కాగా, ఇటలి, జర్మనీ, జపాన్ లు అక్షరాజ్యాలుగా మారాయి. యుద్ధ ప్రారంభ దశలోఅక్షరాజ్యాలు ఘన విజయాలు సాధించడంతో వేలాది మంది బ్రిటిష్ సైనికులు, వారితో పాటే కలిసి పోరాడుతున్న భారత సైనికులు జర్మనీ, జపాన్‌లకు బందీలయ్యారు. అప్పటికే జపాన్‌లో స్థిరపడ్డ భారత విప్లవకారుడు రాస్‌బిహారి బోస్, భారతదేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా పనిచేసే ఇండియన్-ఇండిపెండెన్స్-లీగ్ అనే సంస్థను జపాన్‌లో స్థాపించాడు. తర్వాత జపాన్ ప్రభుత్వాన్ని ఒప్పించి యుద్ధంలో పట్టుబడ్డ భారతీయ బందీలతో ఇండియన్-నేషనల్-ఆర్మీ (ఐఎన్ఏ) అనే సైనిక దళా న్ని నిర్మించాడు. దీని నేతృత్వాన్ని కెప్టెన్ మోహన్‌సింగ్ కు అప్పగించాడు. ఈ సైనిక దళ లక్ష్యం జపాన్ సహకారంతో భారత దేశంలోని బ్రిటిష్ సైన్యంపై దండెత్తి, వారినోడించి, భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించడం. సరిగ్గా ఇదే సమయంలో జర్మనీలో నేతాజీ సుభాష్ చంద్రబోస్, జర్మనీ నియంత హిట్లర్‌ను కలుసుకొని ఆయన సహకారంతో 'ఫ్రీ-ఇండియా-సెంటర్' ను , దానితో పాటే, ఒక రేడియో స్టేషన్‌ను జర్మనీలో స్థాపించాడు. వీటితో పాటు యూరప్ యుద్ధరంగంలో పట్టుబడిన భారత బందీలతో 'ఇండియన్-లెజియన్' అనే సైనిక పటాలాన్ని నిర్మించాడు. జర్మనీ సహకారంతో ఈ సైనికదళం భారతదేశంలోని బ్రిటిష్ సైన్యంపై దాడిచేసి స్వాతంత్ర్యం సాధించాలన్నది నేతాజీ ఆశయం. ఇక, జపాన్‌లో రాస్ బిహారి బోస్ ఇండియన్-ఇండిపెండెన్స్-లీగ్ నిర్వహణ బాధ్యతను నేతాజీ సమర్ధవంతంగా నిర్వహించగలడని భావించి, ఆయనను జపాన్‌కు రావలసిందిగా ఆహ్వానించాడు. ఆ ఆహ్వానాన్ని అంగీకరించిన నేతాజీ అతి ప్రమాదకరమైన సబ్ మెరైన్‌లో ప్రయాణం చేసి, జపాన్ చేరుకొని, లీగ్ బాధ్యతని స్వీకరించి ఐఎన్ఏకు సర్వ సైన్యాధ్యక్షుడయ్యాడు. అంతేగాక 1943అక్టోబర్‌లో జపాన్ సహకారంతో స్వతంత్ర భారత (తాత్కాలిక) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు. ఈ ప్రభుత్వానికి అక్షరాజ్యాలతో పాటు బర్మా, ఫిలిప్పైన్‌ల గుర్తింపు లభించింది. అంతేగాక అండమాన్, నికోబార్ దీవులను జపాన్ ఈ ప్రభుత్వానికప్పగించింది. అంతర్జాతీయ గుర్తింపు లభించడంతో నేతాజీ అమెరికా, బ్రిటన్ దేశాల మీద యుద్ధం ప్రకటించాడు. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలోని ఐఎన్ఏ, జపాన్ సేనలతో కలసి బ్రిటిష్ సైన్యంతో తలపడింది. అయితే జపాన్ సైన్యాధికారుల తప్పుడు నిర్ణయాల వల్ల, జపాన్ సైన్యం, దానితో పాటు ఐఎన్ఏ పరాజయం పాలయ్యాయి. మరొక వైపు 1945 ఆగస్టులో హిరోషిమా, నాగసాకిలపై అణుబాంబుల దాడితో జపాన్ మిత్రరాజ్యాలకు తలవంచక తప్పలేదు. ఇక యుద్ధం ముగియడంతో బ్రిటిష్ ప్రభుత్వం పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన ముగ్గురు ఐఎన్ఏ సైనికాధికారులమీద ఢిల్లీలోని ఎర్రకోటలో కోర్ట్ మార్షల్ విచారణ ప్రారంభించింది. ఆ ముగ్గురు కెప్టెన్ షానవాజ్ ఖాన్, కెప్టెన్ ప్రేమ్‌కుమార్ సెహగల్, లెఫ్టినెంట్ గురుబక్ష్‌సింగ్ ధిల్లాన్. విచిత్రంగా వీరు ముగ్గురూ మూడు మతాలకు చెందినవారు. కోర్ట్‌మార్షల్‌లో వీరి ముగ్గురి మీద మోపబడ్డ ప్రధాన అభియోగం బ్రిటిష్-చక్రవర్తిపై యుద్ధం చేయడం. అంతేగాక ధిల్లాన్‌పై నాలుగు హత్యల నేరం, షానవాజ్ ఖాన్, ప్రేమ్ కుమార్ సెహగల్ పై నేర ప్రేరేపణ (%ూఎవ్ఎవత్%) అభియోగాలు మోపబడ్డాయి. కోర్ట్ మార్షల్ విచారణలో అప్పటి ప్రముఖ న్యాయవాది భులాభాయి దేశాయి నిందితుల తరపున వాదించాడు. నిందితులంతా స్వతంత్ర భారత (తాత్కాలిక) ప్రభుత్వ సైనికాధికారులని, అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకారం వేరొక ప్రభుత్వ సైనికుల్ని కోర్ట్ మార్షల్ చేసే అధికారం ఏప్రభుత్వానికీ ఉండదని తేల్చి చెప్పాడు. విచారణ దాదాపు రెండు నెలలు కొనసాగింది. ఇక 1945 డిసెంబర్ 31న కోర్ట్ మార్షల్ తీర్పు వెలువడింది. హత్యా నేరం నుంచి ధిల్లాన్, నేర ప్రేరేపణ నుంచి సెహగల్‌లు బయటపడగా, కెప్టెన్ షానవాజ్ ఖాన్ నేర ప్రేరేపణ దోషిగా నిర్ణయించబడ్డాడు. అయితే ముగ్గురు యోధులు కూడా బ్రిటిష్-చక్రవర్తిపై యుద్ధం చేశారనే నేరంలో దోషులుగా నిర్ణయించబడ్డారు.. ఈ నేరానికి ముగ్గురికీ యావజ్జీవ ప్రవాస శిక్ష విధించబడింది. అయితే ఈ శిక్షలకు కమాండర్-ఇన్ -ఛీఫ్ ఆమోదముద్ర లభించవలసి ఉంటుంది. అంతే కాదు ఆయనకు వారి శిక్షలను తగ్గించే, మార్పు చేసే , కొట్టివేసే అధికారముంది. ఇక దేశంలో నెలకొన్న పరిస్థితులను అర్థం చేసుకొన్న అప్పటి బ్రిటిష్ కమాండర్-ఇన్ -ఛీఫ్ వారికి విధించిన శిక్షను కొట్టి వేశాడు. ఆ తర్వాత ఐఎన్ఏ యోధులకు ప్రజలు బ్రహ్మారథం పట్టారు.

# పాక్ ఎన్నికల వేళ ఇమ్రాన్ ఖాన్ ఖైదు

పాక్-అమెరికా అధికారులు సమావేశమైన నెల రోజుల తరువాత ఖాన్ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు, పదవి నుంచి తప్పించారు. అప్పటి నుంచి కొద్ది రోజుల్లోనే పాక్ విదేశాంగ వైఖరి మారిపోయింది. ఉక్రెయిన్ వివాదంలో అమెరికా, ఐరోపా పక్షాన చేరింది. అంతే కాదు, ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, మందుగుండును తయారు చేసి పంపుతున్నది. ఆగస్టు మూడవ తేదీన వచ్చిన వార్తల ప్రకారం అమెరికాతో పాకిస్తాన్ ఒక రక్షణ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకుంది. ఆగస్టు పదవ తేదీన పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీని రద్దు చేస్తూ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సిఫార్సు చేశారు. దాన్ని ఆమోదించిన అధ్యక్షుడు అరీఫ్ అల్వీ పద్నాల్గవ తేదీన తాత్కాలిక ప్రధానిగా అన్వార్ ఉల్ హక్ కాకర్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. పాక్ రాజ్యాంగం ప్రకారం అసెంబ్లీ రద్దు తరువాత ఏర్పడే తాత్కాలిక ప్రభుత్వ ఆధ్వర్యంలో మూడు నెలల్లోగా ఎన్నికలు జరగాలి, ఆ మేరకు నవంబరు ఎనిమిదవ తేదీ లోపు ఎన్నికలు జరిపి కొత్త సభ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. గత ఏడాది అవిశ్వాస తీర్మానంతో ప్రధాని పదవి కోల్పోయిన ఇమ్రాన్ ఖాన్ మీద అవినీతి కేసు మోపి మూడేళ్ల జైలు శిక్ష విధించి ఆగస్టు ఐదవ తేదీన జైలుకు పంపారు. ఐదు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హుడిగా ఎన్నికల సంఘం ప్రకటించింది. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారానికి వచ్చినా అది పాక్ మిలిటరీ కనుసన్నలలో నడవాలనేది గత 76 సంవత్సరాల అనుభవం వెల్లడించింది. ఇమ్రాన్ ఖాన్ పదవీచ్యుతి వెనుక అమెరికా హస్తం ఉన్నట్లు అమెరికాకు చెందిన ఇంటరెసెప్ట్ అనే మీడియా సంస్థ తనకు దొరికిన పాక్ అధికారిక పత్రాలను ప్రచురించింది. ఆ పత్రం వాస్తవమైనదే అని ఇమ్రాన్ ఖాన్ తరువాత పదవిలోకి వచ్చిన షెహబాజ్ షరీఫ్ అంగీకరించాడు. ఉక్రెయిన్ సంక్షోభంపై పాకిస్తాన్ తటస్థ వైఖరిని తీసుకోవటాన్ని రష్యా అనుకూల వైఖరిగా అమెరికా పరిగణించింది. ఉక్రెయిన్‌కు మద్దతుగా పాక్ నిలవాలని అంతకు ముందే ఐరోపా దేశాల రాయబారులు బహిరంగంగా పిలుపునిచ్చారు. గతేడాది మార్చి ఆరవ తేదీన అమెరికా-పాక్ అధికారుల సమావేశం జరిగింది. దానికి ఒక రోజు ముందే ఇమ్రాన్ ఖాన్ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఐరోపా రాయబారుల మీద స్పందిస్తూ "మేము మీకేమైనా బానిసలమా? మా గురించి మీరేమనుకుంటున్నారు? వేం బానిసలమని, మీరేం కోరితే మేమది చేయాలని అనుకుంటున్నారా? మేము రష్యాకు స్నేహితులం, మేము అమెరికాకూ స్నేహితులమే, మేము చైనా, ఐరోపాకూ స్నేహితులవేం, వేము ఎవరి కూటమిలోనూ లేము" అని స్పష్టం చేశాడు. ఈ మాటలు అమెరికా అహాన్ని దెబ్బతీశాయి. దశాబ్దాల తరబడి తమ కనుసన్నల్లో నడుస్తున్న పాకిస్తాన్ ఇలా మాట్లాడటమా అని రగిలిపోయింది. అప్పటికే అమెరికా రంగంలోకి దిగిన అంశం గురించి తెలుసుకున్న కారణంగానే ఇమ్రాన్‌ఖాన్ ఇలా బహిరంగంగా స్పందించారన్నది స్పష్టం. పాక్-అమెరికా అధికారులు సమావేశమైన నెల రోజుల తరువాత ఖాన్ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు, పదవి నుంచి తప్పించారు. అప్పటి నుంచి కొద్ది రోజుల్లోనే పాక్ విదేశాంగ వైఖరి



మారిపోయింది. ఉక్రెయిన్ వివాదంలో అమెరికా, ఐరోపా పక్షాన చేరింది. అంతే కాదు, ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, మందుగుండును తయారు చేసి పంపుతున్నది. ఆగస్టు మూడవ తేదీన వచ్చిన వార్తల ప్రకారం అమెరికాతో పాకిస్తాన్ ఒక రక్షణ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకుంది. దాని ప్రకారం సంయుక్త మిలిటరీ విన్యాసాలు, శిక్షణ, మిలిటరీ పరికరాల సహకారం ఉంటుంది. గత ఏడాది ఏప్రిల్ పదిన ఇమ్రాన్ ఖాన్ పదవి కోల్పోయారు. అప్పటి వరకు 2018 నుంచి ఉన్న నిషేధాన్ని సడలించి అదే ఏడాది సెప్టెంబరు నెలలో 45 కోట్ల డాలర్లతో పాకిస్తాన్ వద్ద ఉన్న (అమెరికా గతంలో అమ్మిన) ఎఫ్-16 యుద్ధ విమానాలను నవీకరించేందుకు అమెరికా ఒప్పందం చేసుకుంది. దానికి ఉగ్రవాదం మీద పోరుకు సిద్ధంగా ఉండేందుకు అని సాకు చెప్పారు. నిజానికి ఉగ్రవాదుల మీద విమానాలతో దాడి చేసి నిర్మూలించిన చరిత్ర పాకిస్తాన్‌కు గానీ అమెరికాకు గానీ లేదు. ఇక పాక్ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం గురించి చూస్తే ఇమ్రాన్ ఖాన్ మీద ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గితే అంతకు ముందు ఖాన్‌కు మద్దతు ఇచ్చిన వారందరినీ క్షమించి వేస్తామని అమెరికా అధికారి చెప్పినట్లు పాక్ రాయబారి పంపిన వర్తమానంలో ఉంది. అవిశ్వాస తీర్మాన సమయానికే పాక్ మిలిటరీతో అధికార పార్టీ వివాదం లో ఉంది. పాక్ రాయబారి అసాద్ మజీద్ ఖాన్‌తో జరిపిన సమావేశానికి దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాల అమెరికా సహాయ మంత్రి డోనాల్డ్ లు, మరో అధికారి వచ్చారు. ఆ సమావేశంలో డోనాల్డ్ లు మాటల సారం ఇలా ఉంది. ఉక్రెయిన్ అంశంలో పాక్ వైఖరి అమెరికా, ఐరోపాకు ఆందోళనకరంగా ఉంది. తటస్థం అని చెప్పుకోవచ్చుగాని అలా కనిపించటం లేదు. ప్రధాని మీద అవిశ్వాన తీర్మానం నెగ్గితే రష్యా పర్యటనను కేవలం ప్రధాని తీసుకున్న నిర్ణయంగా పరిగణించి మిగతా అందరినీ అమెరికా క్షమించి వేస్తుంది. లేకుంటే గట్టిగా వ్యవహరించాల్సి వస్తుంది. ఐరోపా దీన్ని ఎలా చూస్తుందో చెప్పలేము, నేననుకోవటం వారి స్పందన కూడా ఇలాగే ఉంటుంది. ఖాన్ గనుక అధికారంలో గనుక కొనసాగితే ఐరోపా, అమెరికా అతన్ని ఒంటరిపాటు చేస్తాయి. అమెరికా అధికారి మాట్లాడిన దాని మీద పాక్ రాయబారి స్పందన సారం ఇలా ఉంది. అమెరికా నేతల నుంచి ఎలాంటి స్పందన, సంప్రదింపులు లేవు. దీన్ని బట్టి మారు మాట్లాడకుండా మీకు అవసరమైన వాటన్నింటికీ పాకిస్తాన్ మద్దతు పలుకుతుందనే భావనలో మీరున్నట్లు, మమ్మల్ని ఖాతరు చేయటం లేదని మావారు అనుకున్నారు. ఉక్రెయిన్-రష్యా పోరు మన సంబంధాల మీద ప్రభావం చూపదు. దీని మీద లూ మాట్లాడుతూ మీరు అనుకుంటే అనుకున్నారు కొంత నష్టం జరిగినా అదేమీ పెద్దది కాదులే. ఖాన్‌ను సాగనంపిన తరువాత మన సంబంధాలు తిరిగి మామూలు స్థితికి చేరతాయి. ఇప్పటికే కొంత దెబ్బ తగిలింది. కొద్ది రోజుల్లో మీ దేశ రాజకీయ పరిస్థితి మారుతుందో లేదో చూద్దాం. మారితే ఈ సమస్య గురించి మాకు పెద్ద విబేధాలేమీ ఉండవు, లేదో దీని సంగతి తేల్చుకోవాల్సి ఉంటుంది, ఎలా అదుపులోకి తేవాలో నిర్ణయిస్తాం అన్నాడు. ఈ సమావేశం జరిగిన తరువాత మార్చి ఎనిమిదవ తేదీన అవిశ్వాస తీర్మానం పెట్టారు. నెల రోజుల తరువాత అమెరికా జోక్యం గురించి ఇమ్రాన్ ఖాన్ బహిరంగంగానే తన మద్దతుదారులతో సభలో చెప్పాడు. అయితే తమ జోక్యం అన్నది ఆరోపణ తప్ప వాస్తవం కాదని అమెరికా ఖండించింది. పాక్ రాయబారి పంపిన వర్తమానం గురించి అనధికారికంగా వెల్లడి కావటంతో పత్రికల్లో చర్చ మొదలైంది. ఇమ్రాన్ ఖాన్‌కు జనంలో ఆదరణ పెరిగింది, అమెరికా, ఐరోపా వ్యతిరేకత కనిపించి ంది. దాంతో మిలిటరీ రంగంలోకి దిగిం ది. అధికారిక రహస్యాలను వెల్లడించినా, ప్రచురించినా, మిలిటరీని విమర్శించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, ఎలాంటి వారంట్లు లేకుండానే తనిఖీలు చేస్తామని, దీర్ఘకాల జైలు శిక్షలుంటాయని, రాజకీయ, పౌర అంశాల్లో మిలిటరీ అధికారులకు అపరిమిత అధికారాలను ఇస్తున్నట్లు హెచ్చరికలను జారీ చేసింది. ఇమ్రాన్ ఖాన్‌కు మద్దతుగా రాసినా, చివరికి అతని పేరును పదే పదే ప్రస్తావించినా సంగతి తేలుస్తామని మీడియా సంస్థలకు వర్తమానాలు పంపినట్లు వార్తలు వచ్చాయి. అంతేకాదు ఖాన్ మద్దతుదారుగా భావిస్తున్న ఒక ప్రముఖ జర్నలిస్టు అర్షాద్ షరీఫ్ ఈ ఆంక్షలతో దేశం విడిచి వెళ్లాడు. అక్టోబరు నెలలో నైరోబీలో అతన్ని కాల్చి చంపారు. ఎలా, ఎందుకు జరిగిందో ఇంతవరకు వెల్లడి కాలేదు. మరో జర్నలిస్టు ఇమ్రాన్ రియాజ్ ఖాన్‌ను వే నెలలో ఒక విమానాశ్రయంలో అరెస్టు చేశారు. అతని ఆచూకీ ఇంతవరకు వెల్లడి కాలేదు. గతేడాది నవంబరులో అసలు ఇమ్రాన్ ఖాన్ మీదనే జరిగిన హత్యాయత్నంలో ఒక మద్దతుదారు మరణించిన సంగతి తెలిసిందే. పాక్ రాయబారి వర్తమానంలో మన దేశం గురించి కూడా అమెరికా-పాక్ మధ్య జరిగిన సంభాషణల్లో కొన్ని అంశాలు చోటు చేసుకున్నాయి. పాక్ రాయబారి డోనాల్డ్ లూ తో దీని గురించి మాట్లాడిన అంశాలు ఇలా ఉన్నాయి. అమెరికా-భారత్ సంబంధాల గురించి సెనెట్ సబ్ కమిటీ సమావేశంలో మీరు మాట్లాడిన తీరు చూస్తే భారత్, పాకిస్తాన్ వట్ల భిన్న ప్రాతిపదికలను అనుసరిస్తున్నట్లు ఉంది. భద్రతా మండలి, ఐరాస సమావేశానికి భారత్ గైర్హాజరు గురించి ఈ వైఖరి స్పష్టంగా కనిపించింది. వారి పట్ల ఒక వైఖరి మా పట్ల మరో వైఖరి ఎందుకు? భారత్ కంటే మా నుంచి మీరు ఎక్కువ ఆశిస్తున్నట్లు, ఎక్కువ ఆందోళన చెందినట్లు కనిపిస్తోంది. దీని మీద డోనాల్డ్ స్పందిస్తూ చైనాలో ఏం జరుగుతోందనే దాన్ని బట్టి అమెరికా-భారత్ సంబంధాలు ఉంటాయి. దానితో పాటు మాస్కోతో భారత్‌కు సన్నిహిత బంధం ఉంది. ఉక్రెయిన్ నుంచి భారత విద్యార్థులు వెలుపలికి వచ్చిన తరువాత భారత వైఖరిలో మార్పు ఉంటుందని నేను అనుకుంటున్నాను అన్నాడు. మొత్తం మీద చూస్తే అమెరికా తన అవసరాల కోసం ఎంతకైనా తెగిస్తుందని, ఏ దేశ అంతర్గత వ్యవహారాల్లోనైనా జోక్యం చేసుకుంటుం దని పాక్ పరిణామాలు వెల్లడిస్తున్నాయి. వాటి నుంచి మనం పాఠాలు నేర్చుకుంటామా?

# పేదలకు నష్టం పెద్దలకు లాభం



భారతదేశ ఆర్థికవ్యవస్థ ప్రపంచంలోనే అత్యధిక వేగవంతంగా వృద్ధి చెందుతుందని ప్రచారం జరుగుతోంది. కానీ వాస్తవంగా పేదల జీవన ప్రమాణాలు ఏ మాత్రం పెరగటంలేదు. శ్రామికుల ఆదాయం నిత్యావసర ధరలకు సరిపోవడం లేదు. చాలామంది కార్మికులు, రైతులు మరింత పేదలుగా మారారు. అదే సమయంలో పారిశ్రామికవర్గాల లాభాలు మాత్రం వేగంగా పెరుగుతున్నాయి. 2023 మార్చిలో లేబర్ బ్యూరో ప్రచురించిన డాటా ప్రకారం, వ్యవసాయ వృత్తుల్లో ఉన్న గ్రామీణ సాధారణ కార్మికుల వాస్తవ వేతనాలు గత ఐదేండ్లలో ఏడాదికి 0.5 శాతం మాత్రవే పెరిగాయి. వ్యవసాయేతర వృత్తుల్లోని కార్మికులకు, ఈ కాలంలో వాస్తవ వేతనాలు ఏడాదికి 0.7 శాతం తగ్గాయి. దీంతో కార్మికులు, రైతులు పేదలుగానే మిగిలిపోతున్నారు. వారిలో చాలామంది పేదలు పెరుగుతున్నారు. అదే సమయంలో ధనికులు ఇంకా ధనవంతులుగా ఎదిగారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడిన అన్ని కంపెనీల మొత్తం అమ్మకాలు 2018-19 కంటే 2022-23లో 42 శాతం ఎక్కువగా ఉండగా, వాటి నికరలాభం 189 శాతం పెరిగింది. కార్పొరేట్ పన్ను రేట్లలో, బడా పెట్టుబడిదారీ కంపెనీలకు బ్యాంకు రుణాలపై వడ్డీ రేట్లలో పదేపదే కోత విధించిన ఫలితం ఇది. పారిశ్రామికవేత్తల లాభాలు వేగంగా పెరుగుతున్నప్పటికీ, మన దేశంలోని అతి సంపన్న పెట్టుబడిదారులు ప్రజలకు అవసరమైన వస్తువులు, సేవలను ఉత్పత్తి చేసే రంగాల్లో పెద్దగా పెట్టుబడి పెట్టడం లేదు. దీనికి కారణం కార్మికులు, రైతుల కొనుగోలు సామర్థ్యం పడిపోవడవే. సబ్బు, డిటర్జెంట్, టూత్‌పేస్ట్ వంటి వినియోగ వస్తువుల అమ్మకాలు పడిపోవడం వారి పేదరికాన్ని ప్రతిబింబిస్తున్నది. గత నాలుగేండ్లలో ద్విచక్ర వాహనాల విక్రయాలు 25 శాతానికి పైగా పడిపోయాయి. ఒక వైపు, టాటా, బిర్లా, అంబానీ, అదానీ, ఇతర కార్పొరేట్ శక్తులు తమ సంపదను చాలా వేగంగా విస్తరించుకుంటున్నారు. మరోవైపు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు తగినట్టు కార్మికుల వేతనాలు పెరగటం లేదు. కొద్ది సంఖ్యలో ఉన్న అతి సంపన్న పెట్టుబడిదారులకు, కోట్లాది మంది కార్మికులు, రైతులకు మధ్య అంతరం పెరగడం పెట్టుబడిదారీ వ్యవస్థ ఫలితవే. ఇది కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారీ వర్గాల లాభాలను పెంచడానికి చేస్తున్న కుట్రపూరిత విధానాల ఫలితమే. కార్మికులు, కర్షకులు దేశానికి పాలకులుగా మారి, ప్రజల అవసరాలను తీర్చే దిశగా ఉత్పత్తి వ్యవస్థను పునరంకితం చేస్తేనే అందరికీ శ్రేయస్కరం.

## మళ్లీ బ్యాక్ టూ డబ్బా ఫోన్

హైదరాబాద్, ఆగస్టు 16,:స్మార్ట్ అంటే చాలా మంది ఆసక్తి చూపుతారు. రోజుకొక బ్రాండ్.. పూటకొక అప్‌డేటెడ్ వెర్షన్‌తో మార్కెట్‌లోకి విడుదలవుతున్న స్మార్ట్ ఫోన్స్‌ని కొనేందుకు ఫోన్ లవర్స్ విపరీతమైన ఆసక్తి చూపుతుంటారు. ధనవంతులైతే.. కొత్తగా ఏ స్మార్ట్ ఫోన్ విడుదలైతే.. ఆ స్మార్ట్ ఫోన్‌ను కొనేస్తారు. అలాంటి వారిలో రాజకీయ నాయకులు సైతం ఉంటారు. ఈ కాలంలో స్మార్ట్ లేని నాయకుడైతే లేడనే చెప్పాలి. కానీ, ఇక్కడి నేతలు మాత్రం స్మార్ట్ ఫోన్ అంటేనే భయపడిపోతున్నారు. అమ్మ బాబోయ్ స్మార్ట్ ఫోనా.. నాకొద్దు అంటూ పక్కకు పోతున్నారు. స్మార్ట్ ఫోన్ వద్దు.. డబ్బా ఫోనే ముద్దు అంటూ అలనాటి ఫోన్లను వినియోగించేందుకే ఆసక్తి చూపుతురున్నారు. అవును, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంతా ఇప్పుడు కొత్త ఫోన్‌లు కొంటున్నారట. కొత్త ఫోన్లంటే.. లక్షల రూపాయలు పెట్టి స్మార్ట్ ఫోన్ లు కాదండోయ్.. జస్ట్ రూ. 15,00 పెట్టి ఫీచర్ ఫోన్‌ను కొంటున్నారట. అదేంటి అధికార పార్టీ ఎమ్మెల్యే ఎంది..? సన్న పిన్ను ఛార్జర్ ఫోన్‌లు కొనుడేంది? అని ఆశ్చర్యపోతున్నారు. అందుకు ఓ రిజన్ ఉంది మరి. ఈ కాలంలో ఎమ్మెల్యేలు అంటే.. సోకు సోకు కార్లు.. లక్షల రూపాయల ఫోన్ల మినియోగించే పరిస్థితి ఉంది. అలాంటిది.. స్మార్ట్ ఫోన్లు తప్ప.. ఎవరైనా ఫీచర్ ఫోన్‌లు కొంటున్నారా? కానీ తెలంగాణలో అధికార బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లు, మంత్రులు అంతా పాతకాలం నాటి ఫోన్‌ల వెంట పడ్డారట. ఆండ్రాయిడ్ ఫోన్‌లు, ఆపిల్ ఫోన్‌లు పీఏ లు, గన్ మెన్ లకు ఇచ్చి.. చిన్న ఫోన్ లను మాత్రం తమ వద్ద ఉంచుకుంటున్నారట లీటర్లు.ఇక ఆ ఫోన్ లలో ఉండే నంబర్.. ఒక్కరికే ఇచ్చారట. వాళ్ళ ఇంటివారికి కూడా ఆ నెంబర్ తెలియదట. అన్ని ఫోన్లకు సైలెంట్ మోడ్ ఉన్నా.. స్విచ్ ఆఫ్ చేసినా.. ఆ చిన్న ఫోన్ మాత్రం పెద్ద రింగ్ టోన్ పెట్టుకొని.. పై జెబుల వేసుకుంటున్నారట. ఎప్పుడు మోగుతదా.. ఎప్పుడు ఎత్తుదమా అని ఎదురుచూస్తున్నరట. చిన్న ఫోన్‌ల స్టోరీ వెనక లీడర్లకు పెద్ద ప్లానే ఉందట. ఆ ఫోన్‌ల ఉండే నెంబర్‌ను ఒక్క ప్రగతి భవన్‌ల మాత్రమే ఇచ్చారట. ఎన్నికల టైం కాబట్టి.. అక్కడి నుంచి ఎప్పుడు ఫోన్ వచ్చినా వెంటనే కలిసేట్లు ఉండేందుకే ఈ ప్లాన్ వేశారట. టిక్కెట్లు ఇచ్చే సమయం దగ్గర పడటంతో.. ప్రగతి భవన్ నుంచి ఎప్పుడు అయినా ఫోన్ రావొచ్చు. చిన్న ఫోన్‌లు అయితే.. సిగ్నల్ ఉండటం, పై జెబుల పెట్టుకోవడం ఈజీ కావడంతో లీడర్లు ఈ ప్లాన్ చేశారట. పెద్ద పెద్ద స్మార్ట్ ఫోన్‌లు ఉన్నా.. ఈ మూడు నెలలు ఈ చిన్న ఫోన్ లకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు. గతంలో స్మార్ట్ ఫోన్‌లు ఎత్తక పోవడంతో చాలా ప్రాబ్లెమ్ వచ్చాయట. ప్రగతి భవన్‌కు అందుబాటులో ఉండాలంటే చిన్న ఫోన్‌లకు మించినది లేదని కొందరు మంత్రులు ఫాలో అవుతున్నది చూసి.. మిగతా వారంతా అదే పాటిస్తున్నారట

# వారం రోజుల్లో చంద్రుడిపైకి చంద్రయాన్




బెంగళూరు, ఆగస్టు 16,:చంద్రయాన్-3ని చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసి చరిత్ర సృష్టించాలని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) భావిస్తోంది. అమెరికా, రష్యా, చైనాల సరసన చేరి, ప్రపంచంలో ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా అవతరించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. చంద్రయాన్-3 ద్వారా భారత్ చంద్రుని ఉపరితలంపై రెండో సారి సాఫ్ట్ ల్యాండింగ్ చేయడానికి యత్నిస్తోంది. 2019 చంద్ర మిషన్, చంద్రయాన్-2 తరువాత ఈ ప్రయోగం చేస్తోంది. ఇది చంద్రుని ఉపరితలంపై సురక్షితమైన ల్యాండింగ్ కోసం ఇస్రో ఎండ్-టు-ఎండ్ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి జూలై 14న చంద్రయాన్-3ని విజయవంతంగా ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ అంతరిక్ష నౌక ఆగస్టు 23న చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ అవనుంది. ఇప్పటికే అంతరిక్ష నౌక ఇటీవల చంద్రుడి దూరంలో మూడింట రెండు వంతుల దూరాన్ని కవర్ చేసింది. ఆగస్టు 23న చంద్రుడి ఉపరితలంపై చంద్రయాన్ ల్యాండింగ్ అయితే చరిత్ర సృష్టించినట్లే. చంద్రుడిపై చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్‌ను నిర్ధారించడానికి వివిధ ఎలక్ట్రానిక్, మెకానికల్ సబ్‌సిస్టమ్‌లతో కూడిన నావిగేషన్ సెన్సార్లు, ప్రొపల్షన్ సిస్టమ్‌లు ఉన్నాయి. వాటితో పాటుగా రోవర్‌ను సురక్షితంగా దించడానికి టూ-వే కమ్యూనికేషన్-సంబంధిత యాంటెనాలు, ఇతర ఆన్‌బోర్డ్ ఎలక్ట్రానిక్స్ యంత్రాంగాలు ఉన్నాయి. చంద్రయాన్ ప్రధాన లక్షాలు మొదటగా సురక్షిత ల్యాండింగ్ చేయడం, చంద్రుడిపై రోవర్‌ను దించడం, ఇన్-సిటు శాస్త్రీయ ప్రయోగాలు చేయడమే. చంద్రయాన్-3 అభివృద్ధి దశ జనవరి 2020లో ప్రారంభమైంది. 2021లో ప్రయోగించాల్సి ఉంది. అయితే కోవిడ్-19 మహమ్మారి కారణంగా మిషన్ కొంత కాలం వాయిదా పడుతూ వచ్చింది. 2019లో చంద్రయాన్-2 చంద్రుని ఉపరితలంపై సాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో సవాళ్లను ఎదుర్కొన్న సవాళ్ల, ప్రధాన మిషన్ విఫలమడంతో శాస్త్రవేత్తలు చంద్రయాన-3కి శ్రీకారం చుట్టారు. చంద్రయాన్-1 మిషన్ సమయంలో ఉపగ్రహం చంద్రుని చుట్టూ 3400 కంటే ఎక్కువ సార్లు తిరిగింది. ఆగష్టు 29, 2009న అంతరిక్ష నౌకతో కమ్యూనికేషన్ కోల్పోవడంతో మిషన్ ముగిసింది. తాజాగా ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఛైర్మన్ సోమనాథ్ గత వారం చంద్రయాన్ 3 పురోగతిపై విశ్వాసం వ్యక్తం చేశారు. అన్ని వ్యవస్థలు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాయని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం అంతా సవ్యంగా జరుగుతోందని, ఆగస్ట్ 23న చంద్రునిపై ల్యాండింగ్ చేసేందుకు వరకు వరుసగా కక్ష్య విన్యాసాలు చేస్తున్నామన్నారు. ఇస్రో మాజీ డైరెక్టర్ శివన్ గతంలో మాట్లాడుతూ.. మిషన్ చంద్రయాన్-3 విజయం భారతదేశపు మొట్ట మొదటి మానవ సహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ వంటి కార్యక్రమాలకు ధైర్యాన్ని ఇస్తుందన్నారు. దేశ అంతరిక్ష రంగం ఆవిష్కరణలో కీలకపాత్ర పోషించిన మాజీ ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ మాట్లాడుతూ.. చంద్రయాన్-3 మిషన్ విజయవంతమవుతుందని భారతదేశానికి గేమ్-ఛేంజర్ అవుతుందన్నారు. భారతీయ రాకెట్లన్నింటిలో ప్రధానమైన 'వికాస్ ఇంజిన్'ను అభివృద్ధి చేయడం, దేశం ఖూఒం రాకెట్ల యుగంలోకి ప్రవేశించడంలో కీలకంగా పని చేసిన శాస్త్రవేత్త నారాయణన్ మాట్లాడుతూ.. చంద్రయాన్-3 విజయవంతం అవుతుందని నమ్ముతున్నట్లు చెప్పారు. చంద్రయాన్-2లో వచ్చిన ప్రతి సమస్యలను అధ్యయనం చేశామని, వాటిని సరిదిద్దుతూ చంద్రాయాన్-3 రూపొందించినట్లు చెప్పారు. చరిత్ర పరంగా చూస్తే అంతరిక్ష నౌకలు ప్రధానంగా ఆపరేట్ చేయడానికి అనుకూలంగా ఉండేందుకు చంద్రుని మధ్యరేఖ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నాయి. అయితే భూమధ్యరేఖ ప్రాంతంతో పోలిస్తే చంద్ర దక్షిణ ధ్రువం చాలా భిన్నమైనది, మరింత సవాలుతో కూడుకున్నది. నిర్దిష్ట ధ్రువ ప్రాంతాలలో సూర్యరశ్మి చాలా తక్కువగా ఉంటుంది. దీని ఫలితంగా ఉష్ణోగ్రతలు -230 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుని శాశ్వత చీకటి ప్రాంతాలు ఉంటాయి. ఈ సూర్యకాంతి లేకపోవడం, విపరీతమైన చలి అంతరిక్ష నౌకల ఆపరేషన్, స్థిరత్వానికి ఇబ్బందులు కలిగిస్తాయి. చంద్రుని దక్షిణ ధ్రువం మానవులకు, అంతరిక్ష నౌకలకు సవాళ్లను విసురుతుంది. అయితే ఇది ప్రారంభ సౌర వ్యవస్థ గురించి విలువైన సమాచారం తెలుసుకోవడానికి దోహదం చేస్తుంది. భవిష్యత్తులో లోతైన అంతరిక్ష అన్వేషణను ప్రభావితం చేసే ఈ ప్రాంతాన్ని అన్వేషించడం చాలా కీలకం.

## స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేలా కృషి చేయాలి

**జాయింట్ సి ఈ ఓ సర్ఫరాజ్ అహ్మద్.**
**హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్**



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు16 (ప్రజాపాలన, ప్రతినిధి) : స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జాయింట్ సి ఈ ఓ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో ఓటరు జాబితా రూపకల్పన, 5కె రన్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ సి ఈ ఓ మాట్లాడుతూ నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల సంవత్సరం అయినందున ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 19న ఉదయం 6 గం?లకు "ఐ ఓట్ ఫర్ షూర్" అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 5కె రన్ విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్ డి ఓ లు సురేష్ రాజేశ్వర్, నోడల్ అధికారి సురేందర్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలలో 18 సంలు నిండిన యువతీ, యువకులు దివ్యాంగులతో పాటు 18 సం నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకొనే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఓటరు జాబితాలో దివ్యాంగ ఓటర్లను గుర్తించి వారి కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, మహిళా సంఘాల సభ్యులు, బూత్ స్థాయి అధికారులు, ఆశ, అంగన్వాడి సిబ్బంది సమన్వయంతో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించడం జరుగుతుందని, కళాశాలలలో వయసు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునే విధంగా వివరించడం జరుగుతుందని తెలిపారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటు వినియోగంపై ప్రజలకు వివరించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 19న 5కె కార్యక్రమం నిర్వహణ కొరకు అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసంలో... పార్టీల తొలి జాబితా

హైదరాబాద్, ఆగస్టు 16 :తెలంగాణ రాజకీయాల్లో తొలి జాబితా సందడి కనిపిస్తోంది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీల నుంచి తొలి జాబితా రెడీ అయిందంటూ లీకులు మీడియాకు వస్తున్నాయి. శ్రావణ శుక్రవారం మంచి ముహూర్తం అని ప్రకటించేస్తామని ఊరిస్తున్నాయి. షెడ్యూల్ ప్రకారం అయితే.. డిసెంబర్ మొదటి వారంలో పోలింగ్ ఉంటుంది. అక్టోబర్ లో షెడ్యూల్ ఉంటుంది. అయినా ముందుగానే రాజకీయ పార్టీలు తొలి జాబితా గురించి ప్రకటనలు చేస్తున్నాయి. నిజంగా ప్రకటించడానికి మాత్రం అవకాశం లేదని.. అయితే బీఆర్ఎస్ ప్రకటిస్తుంది కానీ.. జాతీయ పార్టీలు ప్రకటించే అవకాశం లేదని .. రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధమయ్యారు. అభ్యర్థుల కసరత్తును ఇప్పటికే పూర్తి చేశారు. మంచి రోజు చూసుకుని విడుదల చేయాలనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ చీఫ్, సీఎం కేసీఆర్ అభ్యర్థులపై ఇప్పటికే ఓ అంచనాకు వచ్చారు జాబితా కూడా రెడీ చేసుకున్నారు. ఈ నెల 17 నుంచి శ్రావణ మాసం ప్రారంభమవుతుంది. 18న శ్రావణ మొదటి శుక్రవారం ఉంది. అదే రోజు లేదా ఆ తర్వాత బీఆర్ఎస్ అభ్యర్థుల మొదటి జాబితాను కేసీఆర్ ప్రకటించే అవకాశముందని బీఆర్ఎస్ పార్టీ నేతలు చెప్తున్నారు. ఫస్ట్ లిస్టులోనే 105 పేర్ల ప్రకటించే అవకాశముందని కూడా అంచనా వేస్తున్నారు. ఒకవేళ 105 పేర్లు ప్రకటించకుంటే.. కేసీఆర్ లక్కీ నంబర్‌అయిన '6' సంఖ్య వచ్చేలా అభ్యర్థుల లిస్ట్ ఉండొచ్చని చెప్తున్నారు. పదేళ్లుగా అధికారంలో ఉండటంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉందని సర్వేల్లో తేలింది. 40 మంది ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉందని.. వారిలో అతి ఎక్కువ వ్యతిరేకత ఉన్న 20 మందిని మార్చి కొత్తవాళ్లకు అవకాశం ఇవ్వనున్నట్టు చెబుతున్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, ఎమ్మెల్సీ కవిత ఇప్పటికే వేర్వేరు వేదికలపై అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యేలను భారీ మెజార్టీతో గెలిపించాలంటూ పిలుపునిచ్చారు. తద్వారా ఆ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఖరారు అయినట్టు సంకేతాలు ఇచ్చారు. కాంగ్రెస్, వీరిలో కాంగ్రెస్ , టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో జాయిన వారికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఒక్క వనమా వెంకటేశ్వరరావుకు మాత్రం ఇంకా ఖరారు చేయలేదని చెబుతున్నారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. బీఆర్ఎస్ కంటే ముందుగా అభ్యర్థులను ఖరారు చేసి ఎన్నికలకు అభ్యర్థులను సమాయత్తం చేయాలని నిర్ణయించింది. అందుకు అనుగుణంగానే పావులు కదుపుతోంది. కర్ణాటక ఎన్నికల జోష్‌ను తెలంగాణలోనూ కంటిన్యూ చేయాలని భావిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. తొలి జాబితాపై కసరత్తు పూర్తి చేసిన రాష్ట్ర నేతలు జాతీయ నాయకత్వానికి పంపినట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ జాబితాకు హైకమాండ్ ఆమోదం తెలిపితే త్వరలోనే అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందని చెబుతున్నారు. కొంత మంది పేర్లతో ఓ జాబితా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అన్ని పార్టీల కంటే ముందుగానే ఓ జాబితాను విడుదల చేస్తే అసంతృప్తులను బుజ్జగించేందుకు సమయం ఉండటంతో పాటు విస్తృత ప్రచారానికి సమయం దొరుకుతుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. రాష్ట్రంలో బీజేపీ నుంచి ఉన్న నలుగురు ఎంపీలతోపాటు, సీనియర్ నేతలంతా అసెంబ్లీకి పోటీ చేయాలని బీజేపీ అధిష్టానం ఆదేశించినట్టుగా తెలుస్తోంది. అయితే మొత్తంగా 60 మంది అభ్యర్థులతో మొదటి జాబితాను విడుదల చేయాలనే నిర్ణయంతో బీజేపీ అధిష్టానం ఉన్నట్టుగా తెలుస్తోంది. ఇందుకోసం వివిధ జిల్లాల నుంచి డేటా సేకరించే కసరత్తు కూడా ప్రారంభమైందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నెల 27న ఖమ్మం జిల్లాలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటించబోతున్నారు. భద్రాద్రి రాముడి సన్నిధి నుంచి సమరశంఖం పూరించాలని కమలనాథులు భావిస్తున్నారు. ఆ లోపు తొలి జాబితా ప్రకటించే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే జాతియ పార్టీల్లో అభ్యర్థుల ప్రకటన అంత తేలిక కాదు. ఆ పార్టీల కేంద్ర ఎన్నికల కమిటీలు గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే ప్రకటిస్తారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటారు. కానీ బీఆర్ఎస్ పార్టీ పెద్దలు మాత్రం అనుకున్నట్లుగానే అభ్యర్థుల్ని ప్రకటించే చాన్స్ ఉంది.

# ఔటర్ చుట్టూ సోలార్ రూఫ్ సైకిల్ ట్రాక్

హైదరాబాద్, ఆగస్టు 16, :మహానగర మణిహారమైన ఔటర్ రింగ్ రోడ్డుకు మరింత సొబగులిచ్చేందుకు మరో ముత్యం చేరబోతుంది. అదే అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన సోలార్ రూఫ్ సైకిల్ ట్రాక్. ఓఆర్ఆర్ వెంట 23 కిలోమీటర్ల దేశంలోనే అతిపొడవైన సోలార్ రూఫ్ సైకిల్ ట్రాక్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. నగర కాలుష్య రహిత యాక్టివ్ మొబిలిటీలో భాగంగా ఐటీ కారిడార్ లో సైక్లిస్టులకు ఉపయోగపడేలా అత్యాధునిక వసతుల సైకిల్ ట్రాక్ గెట్ రెడీ అంటోంది. నగరంలో వాహనాలతో నిండిన నిత్య రద్దీ రోడ్లపై సైకిల్ సవారీ ఓ సవాలు. ఫిట్ నెస్, పర్యావరణహిత, యాక్టివ్ మొబిలిటీలో భాగమైన సైకిల్ రైడ్ కు యువత మొగ్గుచూపుతున్న తరుణంలో దానికి అనువైన ట్రాక్ కోసం ఎదురుచూస్తున్నారు. అలాంటి వారికోసం ప్రభుత్వం ఓఆర్ఆర్ వెంట ఓ అద్భుతాన్నే ఆవిష్కరించింది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో 23 కిలోమీటర్ల పొడవైన సోలార్ రూఫ్ సైకిల్ ట్రాక్ నిర్మాణం చేసింది. ఓ నెటిజన్ ట్వీట్ తో మంత్రి కేటీఆర్ ఆదేశాలతో ఔరా అనిపించే సైకిల్ ట్రాక్ రెడీ అయిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఐటీ కారిడార్ లో నానక్ రాంగూడ్ ఓఆర్ఆర్ ఇంటర్ చేంజ్ నుంచి తెలంగాణ పోలీస్ అకడామి వరకు 8.5 కిలోమీటర్లు, మరోవైపు నార్సింగ్ నుంచి కొల్లురు వరకు 14.5 కిలోమీటర్ల మేర సోలార్ రూఫ్ తో సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేసింది. తుది మెరుగులతో ఓపెనింగ్ కు రెడీ అయింది ఈ ట్రాక్. ఓఆర్ఆర్ వెంట ఇప్పటికే ఎయిర్ పోర్టు మెట్రో, వాటర్ రింగ్ మెయిన్ వంటి కీలక ప్రాజెక్టులు వస్తున్నాయి. వాటికి తోడు ఈ సోలార్ రూఫ్ సైకిల్ ట్రాక్ తోడవడంతో మణిహారంలాంటి ఓఆర్ఆర్ లో మరిన్ని ముత్యాలు పొదిగినట్లు అవుతుందని అంటున్నారు. సైక్లిస్టులు సురక్షితంగా ప్రయాణించే మార్గంతో పాటు పైన ఉన్న సోలార్ ప్లేట్లతో దాదాపు 16 మెగావాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేయనున్నారు. ఈ ఉత్పత్తి చేసిన కరెంట్ ను ఓఆర్ఆర్ వెంట్ డ్రిప్ ఇరిగేషన్, స్ట్రీట్ లైట్ల కోసం వినియోగించాలని హెచ్ఎండీఏ ప్రణాళికలు సిద్ధం చేసింది. 90 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ట్రాక్ ను ఆగస్టు 15కు ప్రారంభించాలని అనుకున్నా.. పనులు పూర్తి కాకపోవడంతో సెప్టెంబర్ మొదటి వార్‌లో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 24 గంటల ఫెసిలిటీ.. 23 కిలోమీటర్ల స్ట్రెచ్.. 4.5 మీటర్ల వెడల్పు.. 3 వరసల్లో సైకిళ్లు వెళ్లేలా ట్రాక్. ఇది ఈ సైకిల్ ట్రాక్ రికార్డు. విదేశాల్లో ఇలాంటి ట్రాక్స్ ఉండగా అక్కడ ఆఫీస్ ల సమీపంలో ఇళ్లు ఉంటే సైకిల్ మీదే ఆఫీస్ కు వెళ్లేలా ఇది ఉపయోగపడుతుంది. ఇక్కడ కూడా సేమ్ ఐటీ కారిడార్ లో ఈ ట్రాక్ ఏర్పాటు చేయడం వెనక వాక్ టూ వర్క్ కాన్సెప్ట్ తో ఇంటి నుంచి సైకిల్ పైనే ఆఫీస్ కు వెళ్లాలని ఈ ట్రాక్ అందుబాటులోకి తెచ్చామని అంటోంది హెచ్ఎండీఏ. సైక్లింగ్ అంటే ఇష్టపడే వాళ్లు, ఫిట్ నెస్ కోసం సైక్లింగ్ చేసే వాళ్లతో పాటు ఆఫీస్ లకు వెళ్లడానికి కూడా ఇది డబల్ యూజ్ కానుంది. సైకిల్ ట్రాక్ మార్గంలో ప్రతి కిలోమీటర్ దూరాన్ని సూచించేలా గుర్తులను ఏర్పాటు చేస్తున్నారు. మధ్యలో విశ్రాంతి తీసుకునేందుకు మీటింగ్ పాయింట్లు, ట్రాక్ కలరింగ్, భద్రతా పరమైన చిహ్నాలు, విద్యుద్దీపాలు, ఇతర భద్రతా పరమైన ఏర్పాట్లు ఉంటాయని, ప్రధానంగా సైకిల్ ట్రాక్‌పైకి ఇతర వాహనాలు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. దీని వల్ల ఎలాంటి ప్రమాదాలకు చోటు ఉండదన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లోనూ సైక్లింగ్ చేసేందుకు వీలుగా విద్యుత్ దీపాలతో వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఢిల్లీ కాలుష్యం, బెంగళూరు ట్రాఫిక్ వంటి పరిస్థితులను ఇతర నగరాలకు వేగంగా విస్తరిస్తున్న వేళా ఇలాంటి యాక్టివ్ మొబిలిటీ ప్రోత్సాహక కార్యక్రమాలు ఎంతో అవసరమని నగరవాసులు అభిప్రాయపడుతున్నారు.

# సిద్దిపేటలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం



హైదరాబాద్ 16 ఆగస్టు ప్రజాపాలన: మాలమహానాడు సిద్దిపేట జిల్లా ముఖ్య కార్య కర్తల సమావేశం బుధవారం నాడు ముఖ్య అతిథి చెన్నయ్య ఆద్వర్యం లో జరిగింది. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ ఎస్ఆర్ఎల్ ఫంక్షన్ హాల్ నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జంజీరేపు ఎల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య పాల్గొన్నారు. ముందుగా హుస్నాబాద్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి మరియు ప్రజా యుద్ధ నౌక గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి చెన్నయ్య మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించ కుండా తమ రాజకీయా స్వలాభం కోసం గత కొద్దిరోజులుగా అన్ని రాజకీయ పార్టీలు పదేపదే ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెర మీదికి తెస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల రాజ్యసభ వేదికగా ఓ పార్లమెంటు సభ్యుడు అడిగిన ప్రశ్నకు బిజెపి కేంద్రమంత్రి నారాయణస్వామి బదులిస్తూ ఎస్సీ వర్గీకరణకు ఏడు రాష్ట్రాలు మాత్రమే మద్దతు ఇచ్చాయని 14 రాష్ట్రాలు వ్యతిరేకంగా ఉన్నాయని ఎస్సీ వర్గీకరణ చేయడం కుదరదని స్పష్టం చేసిన విషయంను గుర్తు చేశారు. గతంలో ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఎస్సి వర్గీకరణ పై హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి నారాయణస్వామి రాజ్యసభ వేదికగా ఎస్సీ వర్గీకరణ కాదని స్పష్టం చేశారని ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ అంశం పక్కకు పెట్టి మన సోదరులు కలిసి రాజ్యాధికారం వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో మాల మాదిలను విడగొట్టి ఓట్లు దండుకోవడానికి అన్ని పార్టీలు సాయశక్తుల ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా మన అందరం మేల్కొని ఐకమత్యంగా రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ కు ఏ పార్టీ అయినా మద్దతు ఇచ్చినట్లయితే ఆ పార్టీని రాబోయే ఎన్నికలలో మాలలు తమ ఓటు హక్కు ద్వారా తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా రాజకీయ పార్టీలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మెదక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అల్లి బిల్లి నరసింహారావు, సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి శ్రీ రాముల వెంకట్,హుస్నాబాద్ మండల అధ్యక్షుడు ప్రబ్బతి సతీష్,హుస్నాబాద్ డివిజన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మేకల బాబురావు,న్యాయవాది రాజమౌళి, కోహెడ మండల అధ్యక్షుడు సుమన్,లక్ష్మీరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 16, ప్రజాపాలన : మంచిర్యాల వాసవిక్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా బుధవారం స్థానిక ఐబి చౌరస్తాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య సందర్భంగా నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా దాత వంగల వెంకటరమణ దంపతుల సహకారంతో నిర్వహించారు. దాదాపు ఐదు వందల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడు కటుకం హలీష్, అంతర్జాతీయ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రాచర్ల చంద్రశేఖర్, జోన్ ఛైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ, వాసవిక్రబ్ అధ్యక్షుడు నలుమాసు ప్రవీణ్, కార్యదర్శి ఎర్రం వెంకటేశ్, కోశాధికారి చిలువేరు మహేష్, నాయకులు పడకంటి శ్రీనివాస్, చకినారపు రమేష్, కల్వ ప్రసాద్, చిటుమల్ల శ్రీనివాస్, చందూరి ప్రభాకర్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## తూటికుంట్ల గ్రామంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతం



బోనకల్, ఆగస్టు 16 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ టాబ్లెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల ఎంపీపీ కంకణాల సౌభాగ్యం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ, ఉపసర్పంచ్ తుళ్లూరు కొండలరావు గార్ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ వై అన్వేష్ , సిబ్బంది లైవ్ స్టాక్ ఆఫీసర్ కె. గోపాల్ రావు, చిన్నయ్య, శ్రీకాంత్,గ్రామ గోపాలమిత్రసురేష్ పాల్గొన్నారు.

## జాలిముడి కాలువకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి

**సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



బోనకల్, ఆగస్టు 16 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని రాపల్లి సమీపంలో తెగిన జాలిముడి పంట కాలువను తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలనీ సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెగిన జాలిముడి కాలువను సిపిఐ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. జాలిముడి పంటకాలువ తెగడంతో నీరు అంతా వృద్ధాగా పోతూ, రైతుల పంట భూములు కోతకు గురవుతున్నాయన్నారు. బ్రాహ్మణపల్లి, కలకోట, రాయన్నపేట గ్రామాలకు చెందిన పోలాలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ నష్టపోతున్నారు. పంట పొలాలకు వెళ్లే రైతులకు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జాలిముడి కాలువ తెగి నేటికి ఐదురోజులు గడుస్తున్నా ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. కాలువ వెంబడి పేరుకుపోయిన పిచ్చిమొక్కలను తొలగించాలని, కాలువ నీరు చివరి ఎకరానికి సైతం పారే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జాలిముడి పంట కాలువకు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణ, సిపిఐ మండల నాయకులు ఏనుగు రవికుమార్, కొండపనేని రాధకృష్ణ, ఏనుగు వేణు, రైతులు సాధినేని సీతరామకృష్ణ, మందడపు సత్యంబాబు, పెనుగొండ అంజనేయులు తదితరులుపాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఎఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని సమ్మె




మంచిర్యాల టౌన్, ఆగష్టు 16, ప్రజాపాలన: కాంట్రాక్టు ఎఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సి ఐ టి యు ఆధ్వర్యంలో పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా వద్ద బుధవారం సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న అన్ని రకాల కాంట్రాక్ట్ ఎఎన్ఎం లను రెగ్యులర్ చేసి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గోమాస ప్రకాష్ జిల్లా అధ్యక్షులు పద్మ జిల్లా కార్యదర్శి మంజుల తులసి రమ సరిత సత్యవతి రాజేశ్వరి విజయ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి విరాళం



చేవెళ్ల ఆగస్టు 16, (ప్రజాపాలన):చేవెళ్ల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి చేవెళ్ల భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి 51 వేల రూపాయల విరాళాన్ని తన వంతు సహకారంగా చేవెళ్ల గౌడ సంఘం పెద్దలకు బుధవారం అందజేశారు. విగ్రహ ఏర్పాటుకు అడిగిన వెంటనే విరాళాన్ని ఇచ్చిన అనంతరెడ్డిని గౌడ సంఘం సభ్యులు అభినందించారు.

## రామంతాపూర్లో షెటిల్ ఆడుతూ కుప్పకూలిన కీసర కృష్ణారెడ్డి



మేడిపల్లి, ఆగస్టు16 (ప్రజాపాలన ప్రతినిధి): వరుసగా గుండెపోటు మరణాలు భయాందోళన కల్గిస్తున్నాయి. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి రామంతాపూర్ ఆర్టీసీ కాలనీలో గత 23 సంవత్సరములుగా స్నేహశీల వాతావరణంలో జీవనం కొనసాగిస్తున్న కీసర కృష్ణా రెడ్డి (46) బుధవారం ఉదయం ఆయన దైనందిక జీవితంలో భాగంగా రామాంతాపూర్ ఎండోమెంట్ కాలనీలో బ్యాడ్మింటన్ ఆడి ఇంటికి వస్తున్న తరుణంలో హఠాత్తుగా కుప్పకూలిపోయారు. వెంటనే అక్కడ అందుబాటులో వున్న తోట క్రీడాకారులు మరియూ ఆయన నివాసం వున్నటువంటి కాలనీ వాసులు రామాంతాపూర్లోని మ్యాట్రిక్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వర్గాలు స్పందించి చికిత్స ప్రారంభించినప్పటికి వైద్యానికి ఆయన శరీరం స్పందించకపోవటంతో వైద్యులు మరణించినట్లు నిర్ధారించారు. ఈ మరణ వార్త విని కాలనీ వాసులు, తోట క్రీడాకారులు, మరియూ వారి కార్యాలయం సిబ్బంది (విజేత ప్రచురణలు) ఆసుపత్రికి మరియు కాలనీకి వచ్చి ఘనంగా వీడ్కోలు పలికారు. కృష్ణా రెడ్డి అంత్యక్రియలు గుంటూరు జిల్లాలోని వారి స్వగ్రామంలో నిర్వహించనున్నారు.

## బి సి కుల జన గణన చేపట్టాలని వాల్ పోస్టర్ విడుదల



మంచిర్యాల టౌన్, ఆగష్టు 16, ప్రజాపాలన : బి సి కుల జన గణన చేపట్టాలని బిసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను బుధవారం సి సి సి కార్నర్ లో గల జి టి హాస్టల్ దగ్గర విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో 19వ తేదీ శనివారం రోజున మంచిర్యాల పట్టణంలోని అమరవీరుల స్థూపం దగ్గర నుండి కలెక్టర్ కార్యాలయం వరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బి సి కుల జన గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు బి సి బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి సి సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సంగం లక్ష్మణ్ రాష్ట్ర నాయకులు గజ్జల్లి వెంకటయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు వనం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంకి లోని కూరెళ్ళ గ్రంధాలయానికి లక్ష రూపాయల విరాళం: తిరునగరి రంగయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా 16 ఆగస్టు ప్రజాపాలన: రోటరీ క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో డా. తిరునగరి రంగయ్య మాజీ గవర్నర్ 3150 ఆర్థిక సౌజన్యంతో కూరెల్ల గ్రంథాలయానికి లక్షరూపాయలు విరాళంగా అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, ఎల్లంకి గ్రామం లో డాక్టర్ కూరెళ్ళ విఠలా చార్య స్వయం కూర్పుతో నిర్వహిస్తున్న ఆచార్య కూరెళ్ళ గ్రంధాలయం నకు డాక్టర్ తిరునగరి రంగయ్య లక్ష రూపాయల నగదు విరాళంగా అందజేశారు. బుధవారం నాడు ఎల్లంకి గ్రామంలో అధ్యక్షులు పడమటి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయానికి అందజేశారు. రోటేరియన్ గడ్డం జ్ఞానప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ...గుడి బడి పదిలం అని పెద్దలు చెప్పినట్లుగా పెద్ద మనసుతో డాక్టర్ రంగయ్య ఎల్లంకి లోని కూరెళ్ల గ్రంథాలయ నిర్వహణకు ఆర్థిక సహాయం అందజేయడం గొప్ప విషయం అని అన్నారు. మనిషి కి ఎంత ధనం ఇచ్చిన ఇంకా కావాలని ఆశ ఉంటుంది. కాని విజ్ఞానం అందించేవి ఎంతో విలువైనవి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 3150 జిల్లా కాబినెట్ సభ్యులు డా. ఎంపల్ల బుచ్చిరెడ్డి, శెట్టి బాలయ్య యాదవ్, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, బండారు శ్రీనివాస రావు, కార్యదర్శి పలుగుల ఆగేశ్వర్ రావు, కోశాధికారి నెమూరి అశోక్ కుమార్ గౌడ్, క్లబ్ డైరెక్టర్ భోగా హరికృష్ణ, ఇటుకలు దేవేంద్ర చారి పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రంధాలయ సేవలు అందిస్తున్న విఠలాచార్యను పలువురు అభినందించారు.

## ఉత్తమ ఉద్యోగ పురస్కారం అందుకున్న సీనియర్ అసిస్టెంట్ ఏ శ్రీనివాసరావు



బోనకల్, ఆగస్టు 16 ప్రజాపాలన ప్రతినిధి: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ ఉద్యోగులకు అందించిన పురస్కారంలో భాగంగా జిల్లా ఇంటర్ విద్యా విభాగం నుండి బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఏ శ్రీనివాసరావుకు ఉద్యోగ పురస్కారం లభించింది. జిల్లా ఇంటర్ విద్యా విభాగానికి ఆయన చేసిన సేవలకు ఈ పురస్కారం లభించినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవం రోజున మంగళవారం ఖమ్మం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన ఉత్సవాల్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ వి పి గౌతం చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఉత్తమ పురస్కారం అందుకున్న శ్రీనివాసరావుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది ఆయనకు సన్మానించారు. ఆయనకు వృత్తి పట్ల ఉన్న అంకితభావాన్ని సమయపాలనను పాటించినందుకు ఆయనకు జూనియర్ కళాశాల సిబ్బంది ప్రశంసల వర్షం కురిపించారు. ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ కళాశాల సిబ్బంది శ్రీనివాస రావుకు ఆదర్శంగా తీసుకోవాలని, మరిన్ని పురస్కారాలు బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రావాలని ఆకాంక్షించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ... తనను పురస్కారానికి ఎంపిక చేసినందుకు జిల్లా అధికారులకు, జిల్లా విద్యాశాఖ అధికారికి , ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బందికి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరికలు



మంచిర్యాల టౌన్, ఆగష్టు 16, ప్రజాపాలన : కాంగ్రెస్ పార్టీ లో బుధవారం రోజు మంచిర్యాల నియోజకవర్గం హాజీపూర్ మండలం చిన్న గోపాలపూర్ గ్రామం నుండి బి ఆర్ యస్ ఉప సర్పంచ్ పెంద్రం గోపాల్ లింగాల అశోక్ వినోద్ జూగతి కుర్సంగా కొట్నాక్ మాణిక్ రావు నవీన్ శ్రీను కొట్నాక్ కృష్ణ భీమ్ రావు లు మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సేవా కార్యక్రమాలకు ఆకర్షితు లై కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ డేగ బాపు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముని లింగన్న మేడపట్ల మల్లేష్ కొట్నాక జంగు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడుకు సహాయం అందించిన ఆర్కే ఫౌండేషన్




మధిర ఆగస్టు 16 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో రైల్వే స్టేషన్ వద్ద గాయాలతో పడి ఉన్న వృద్ధుడు టౌన్ పోలీసుల సహకారంతో ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికితరలింపుగుర్తుతెలియని వ్యక్తి రైల్వే స్టేషన్ రెండో నెంబర్ ప్లాట్ఫారం బయట గాయాలతో సొమ్మసిల్లి పడిపోగా స్థానికులు మధిర టౌన్ పోలీసులకు సమాచారం అందించారు వెంటనే స్పందించిన బ్లూ కోర్ట్ పోలీసులు ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారికి సమాచారం అందించగా దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే సుదర్శన్ వెళ్లి అతనికి వైద్య చికిత్సలు అందించి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి తరలించారు. అతి దీనావస్థలో ఉన్న వృద్ధుడు కు సహాయం అందించిన ఆర్కే ఫౌండేషన్ వారిని పోలీసులను స్థానికులు అభినందించారు.

# యాదవ యుద్ధభేరి సభ విజయవంతం చేయాలి

## యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్




మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 16, ప్రజాపాలన:సీట్లవాటా, ఆర్థిక వాటా, రాజ్యాధికారమే అంతిమ బాట నినాదంతో ఆగస్టు 25 న హైదరాబాద్ లో నిర్వహించే యాదవ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ల ప్రదాత బి.పి. మండల్ కమిషన్ చేసిన 40 సూచనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని, దానిలో ప్రధాన సిఫారసు అయిన కులగణను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. జంతు గణన చేపట్టి ప్రకటించే ప్రభుత్వాలకు కులగణన చేపట్టడానికి మాత్రం చెమటలు పడుతున్నాయని అన్నారు. బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వని అగ్రకుల పాలక పార్టీలు తమ కులాలకు ఆర్థిక రిజర్వేషన్లు ఇచ్చుకోవడం దుర్మార్గం అన్నారు. అణగారిన కులాల విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక అభివృద్ధిని తెగనరకడానికొచ్చిన రామబాణమే అగ్రకుల రిజర్వేషన్లన్నారు. మా యాదవ, బి.సి పిల్లల భవిష్యత్తును ఆగంజేసే అగ్రకుల రిజర్వేషన్లను ఈ ద్రవిడ నేల సహించబోదన్నారు. కాబట్టి ఎస్.సి, ఎస్టీ లను కలుపుకుని బీసీలు అగ్రకుల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు యాదవ విద్యావంతుల వేదిక కృషి చేస్తుందన్నారు.

**రాజకీయ పార్టీల పై కొమురెల్లి మల్లన్నల్లా తిరగబడాలి**

రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు జనాభా ప్రాతిపదికన యాదవులు, యాదవ ఉపకులాలకు 22 ఎమ్మెల్యే, 7 ఎమ్మెల్సీ, 3 లోకసభ, 2 రాజ్యసభ సీట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మేమెంతో మాకంత వాటా ఇవ్వని రాజకీయ పార్టీలపై కొమురెల్లి మల్లన్నల్లా తిరగబడేందుకు రాష్ట్రంలోని యాదవులు సిద్ధమవుతు న్నారన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ యాదవుల హక్కులు, అభివృద్ధి బాధ్యతను యాదవ విద్యావంతుల వేదిక తీసుకుందన్నారు. కాబట్టి యాదవుల అభ్యున్నతికై క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న యాదవ సంఘాలన్నిటిని ఏకతాటిపైకి తెచ్చి, పోరాటాలు నిర్వహించే సుదీర్ఘ లక్ష్యంగా ఈ పని కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 25 న యుద్ధభేరి సభను నాగోల్ ప్రాంతంలోని అమరజీవి చింతల లక్ష్మణ్ రావు యాదవ్ ప్రాంగణంలో అతిపెద్ద బహిరంగసభ నిర్వహిస్తున్నామన్నారు. ఇట్టి సభకు బి.పి. మండల్ మనువడు ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరజ్ మండల్ యాదవ్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నారు. ఈ సమావేశంలో యాదవ సంఘం నాయకులు చలకాని వెంకట్ యాదవ్, . మేక లలిత యాదవ్, బండి సధానందం యాదవ్ , మల్లెత్తుల నరేష్ యాదవ్, బోయిన జగదీష్ యాదవ్, గుండెబోయిన రాజన్న యాదవ్ , అల్లంల పూర్ణ చందర్ యాదవ్, అల్లంల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలో పాడి పోషణ అత్యంత లాభదాయకంసర్పంచ్ ఆవుల ఝాన్సీ



మధిర రూరల్ ఆగస్టు 16 ప్రజాపాలన ప్రతినిధి మండలంలో అంబారుపేట, దేశినేనిపాలెం గ్రామాలలో పశు ఆరోగ్య వైద్య శిబిరాలు మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ వైద్య శిబిరంను గ్రామ సర్పంచ్ శ్రీమతి ఆవుల ఝాన్సీ ప్రారంభించి, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో పాడి పరిశ్రమ తక్కువ పెట్టుబడితో మేలైన పశుగ్రాసాలతో పెంపకం చేపట్టినట్లయితే అన్ని వర్గాలకు అధిక లాభదాయకమని తెలిపారుఈ వైద్య శిబిరాలలో అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు చేసి, నులిపురుగులు నివారణ మందులు పంపిణీ చేసినారుఈ కార్యక్రమంలో వీ ఎల్ ఓ లు రఫీ అహ్మద్, లక్ష్మణ రావు, కొండల రావు, రమేష్, ఓ ఎస్ లు భాస్కర్, వెంకటేశ్వర్లు, సాయి చంద్రిక, జాన్ బీ, కరీమూన్, గోపాల మిత్రులు వలరాజు, సురేష్, అప్పారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## మిరప నారు విక్రయాల్లో నర్సరీ దారులు నాణ్యత పాటించాలు ఉద్యానవన శాఖ అధికారి అనసూయ




మధిర ఆగస్టు16 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక మార్కెట్ యార్డ్ లో జరిగిన సమావేశంలోమిరప నారు విక్రయాల్లో నర్సరీ దారులు నాణ్యత పాటించటం ద్వారా మంచి దిగుబడి వస్తుందని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి అనసూయ తెలిపారు. రైతు వేదికలో ఉద్యాన, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మిరప నారు పెంచే నర్సరీ దారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రైతులు లైసెన్సు పొందిన నర్సరీ దారుల నుంచి మాత్రమే నారు కొనుగోలు చేయాలని చెప్పారు. సరైన ధరలకే రైతులకు మొక్కలను అమ్మాలని సూచించారు.నర్సరీదారులు అమ్మకాలు, కొనుగోళ్లు పకడ్బందీగా లెక్క ప్రకారం జరగాలని సూచించారు. నర్సరీలలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు.రైతులకు ఆరోగ్యవంతమైన, నాణ్యమైన నారును అందించడం వల్ల అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, నియోజకవర్గ ఉద్యాన శాఖ అధికారి నగేష్,వ్యవసాయ శాఖ ఏడి, ఏవోలు, నర్సరీ యజమానులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగను విజయవంతం చేయాలి

ఇబ్రహింపట్నం ఆగస్టు తేదీ 16 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోలు గ్రామంలో మహమ్మద్ ఖసిం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ చారిత్రాత్మకమైన బొడ్రాయి పండుగకు స్వాగతం సుస్వాగతం 17 18 19 20 రోజు తేదీలలో జరుగునున్న రాయపోల్ గ్రామంలో బొడ్రాయి పండుగకు అశేష జనం వచ్చి బొడ్రాయి పండుగను తిలకించి ఊరు దేవతలు బోనాలతో డప్పు దరువులతో పోతరాజుల విన్యాసాలతో డోలు దరువులతో అంగరంగ వైభవంగా జరిగే పండుగను రాజకీయాలకు అతీతంగా వందలాదిమంది వచ్చి బొడ్రాయి పండుగను విజయవంతం చేయాలని. కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఖాసిం తెలిపారు.

## అన్నారుగూడెం విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ..




తల్లాడ, ఆగస్టు 16 (ప్రజాపాలన న్యూస్ ):తల్లాడ మండలం అన్నారుగూడెం ప్రాథమిక పాఠశాల, నిమ్మగూడెం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 160 మంది విద్యార్థులకు 600 నోట్ పుస్తకాలను బుధవారం అందించారు. తల్లాడ ఎంపీపీ దోడ్డా శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ కలిసి హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసినటువంటి మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించటం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోవింద్ విజయలక్ష్మి ,ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ , హెచ్ ఎం లు బి. రమేష్ సరోజిని, పోలూరు వెంకటేశ్వరరావు , మై ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి , ఉపాధ్యాయులు మాధినేని నరసింహ రావు, పులి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రూ 8 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మేయర్ కార్పొరేటర్



మేడిపల్లి, ఆగస్ట్16 (ప్రజాపాలన ప్రతినిధి ):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ సాయి నగర్ ఈస్ట్ కాలనీలో రూ 8 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ సుభాష్ నాయక్, కమీషనర్ ఇస్లావత్ నమ్యతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్, ఏఈ బిక్షపతి, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రదీప్,బీఆర్ఎస్ అధ్యక్షుడు పగడాల బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, బీసీ సెల్ శ్రీ రామోజీ శంకరాచారి,కూరేళ్ళఉపేందర్, కిరణ్ నాయక్, ప్రకాష్ గుప్తా ,శ్రీ సాయి నగర్ కాలనీ ప్రెసిడెంట్ ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ సురేందర్, ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, కాలనీవాసులు స్వామి నాయక్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గ్యార యాదమ్మ కు నివాళులర్పించిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 16 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల్ తిప్పాయి గూడా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రెండవ వార్డ్ మెంబర్ ఉబ్బల (గ్యార) యాదమ్మ మరణించిన విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు లిమర్రి నిరంజన్ రెడ్డి గ్రామానికి విచ్చేసి పార్థివ దేహం పై పూలమాల వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనో ధైర్యాన్నిచ్చి 10000/- పదివేల రూపాయలు ఆర్థిక సాహాయం అందజేశారు, ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యాదమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి కుటుంబానికి తీరనిలోటు అని అన్నారు, కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెన్నార్ యువసేన ప్రెసిడెంట్ టేకుల కమలాకర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ మంచాల మండల ఉపాధ్యక్షుడు గజ్జి ఐలయ్య యాదవ్, తిప్పాయి గూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమురయ్య, స్థానిక నాయకులు గోరింకల చంద్రయ్య,మాజీ ఉపసర్పంచ్ గాలయ్య,జెనిగె మహేష్, నరేష్, పెంటయ్య, మైసయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథ ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు

మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 16, ప్రజాపాలన : మంచిర్యాల విశ్వనాథ ఆలయం నూతన దేవాలయ సముదాయం నిర్మించడానికి కోటి 97 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయినట్లు విశ్వనాథ ఆలయ కార్యనిర్వణ అధికారి ముక్త రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని శ్రీ విశ్వనాథ స్వామి దేవస్థానంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ విశ్వనాథస్వామి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయాలు, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలు గత అరవై సంవత్సరాల కిందట నిర్మించడం జరిగిందని ఇటీవల కాలంలో ఆలయాలు శిథిలావస్థకు చేరడంతో పెచ్చులు ఊడిపోతుండటం వల్ల దేవాలయాలు పునర్నిర్మాణము చేయుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ సర్వే నిర్వహించి సర్వశ్రేయో నిధి (సిజిఎఫ్) నుండి కోటి 97 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిందని వీటి ద్వారా పునర్నిర్మాణ కార్యక్రమం కోసం త్వరలో టెండరు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ సముదాయ పనుల పునర్ నిర్మాణ పనులను కాంటాక్టర్కు అప్పగించడం జరుగుతుంధని ఈ నిధులు మంజూరు విషయంలో స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్రావు కృషి చేసినట్లు ఇఓ ముక్త రవి ప్రకటనలో వివరించారు.

## కోణార్క్ లో ముమ్మరంగా ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు



మధిర ఆగస్టు 16 ప్రజాపాలన ప్రతినిధి పరిధిలో మధిర రైల్వే స్టేషన్ లో మధిర నుండి ఖమ్మం వైపు వెళ్లే కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్లో మధిర ఎక్సైజ్ పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్లో గంజాయి రవాణా అవుతుందని సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు.

## పలు వార్డుల్లో సిసి రోడ్డు శంకుస్థాపనలు



మధిర రూరల్ ఆగస్టు 16 ప్రజాపాలన ప్రతినిధి పరిధిలో పలు వార్డుల్లో సిసి రోడ్డు శంకుస్థాపన చేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలు వార్డుల్లో సీసీ రోడ్లు శంకుస్థాపకు చేసిమున్సిపాలిటీ అభివృద్ధి కోసం విడుదల చేసిన 30 కోట్లతో మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన మున్సిపాలిటీ నందు గల 4వ వార్డు మరియు 8 వ వార్డు లో గల పలు సిసి రోడ్లకు సుమారు 22 లక్షల విలువ చేసే పనులుకు శంకుస్థాపనలు చేసిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో మధిర నియోజకవర్గంలో మున్సిపాలిటీకి అనేక గ్రామాల్లో ప్రత్యేక సీఎం నిధులు మంజూరు చేసిన అనేక అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కొరకు మున్సిపాలిటీకి 30 కోట్లు నిధులు ఇచ్చి అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్న మన ముఖ్యమంత్రి కెసిఆర్ చూసి దేశంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా ప్రజలు అభిమానంతో అనేక సంక్షేమ ఫలాలు అందిస్తూ పలు రాష్ట్రాలకు ఆదర్శ ముఖ్యమంత్రిగా తెలంగాణ నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధిలో దూసుకు పోతున్న ప్రభుత్వం అని వారు తెలిపారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మధిర మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్ రమాదేవి నరేష్ రెడ్డి శీలంవిద్యాలత వెంకట్ రెడ్డి బిక్కి కృష్ణ ప్రసాద్ సుధాకర్ అరిగి శ్రీను రంగ శెట్టి కోటేశ్వరావు కరివేద సుధాకర్ కొఠారి రాఘవ్ కనుమూరి వెంకటేశ్వరావు ఎర్రం శెట్టి అప్పారావు వివిధ హొదాలో ఉన్న నాయకులు కౌన్సిలర్లు అధికారులు వార్డు సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు

## సేవా కార్యక్రమంలో ముందుకు సాగుతున్న రిపోర్టర్ ఆర్కె



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 16 ప్రజా పాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో పెడికిలి చానల్స్ సీఈవో రామకృష్ణ యాదవ్ సాల్వలతో సన్మానించడం జరిగింది. మొన్న జరిగిన సేవా కార్యక్రమంలో ఒక యాచకుడిని చేరదీసి శుభ్రం చేసి కథనములో పిడికిలి ఛానల్ తో పాటు కొన్ని పత్రికలు పేపర్లో రాయడంతో తెలుసుకొని యాదవ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రిపోర్టర్లు ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని ఆయనను ఈ సందర్భంగా సన్మానించి ఆయన గొప్పతనాన్ని తెలిపారు. ప్రజా సమస్యల పైన పిడికిలి ఛానల్ మరింత ముందుకెళ్లాలని ప్రజలకు న్యాయం జరిగే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేయాలని న్యాయాన్ని కాపాడాలని బడుగు బలహీన వర్గాలను ముందుకి తీసుకెళ్లాలని ఈ ఛానల్ ద్వారా కోరుతున్నాము. నక్క శ్రీనివాస్ యాదవ్ కుందేలు శ్రీనివాస్ యాదవ్ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆవు శెట్టి లక్ష్మీ యాదవ్ కృష్ణవేణి యాదవ్ అలివేలు మంచాల్ మండల్ అఖిల భారత యాదవ సంఘం యూనివర్సిటీ స్టూడెంట్ చంద్రశేఖర్ యాదవ్ నాగేష్ యాదవ్ పెద్ద ఎత్తున యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వినాయకుడు గుడిలో అన్నదానం



మధిర ఆగస్టు 16 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మెయిన్ రోడ్ లోని వినాయక గుడి వద్ద అన్నదాన దాతలు పచ్చిపులుసు ప్రమోద రామ్, జ్ఞాన సింధు వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారిఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలో కల్లా అన్నదానం మిన్న అని అన్నదాతలను అభినందించారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా వినాయకుని గుడి వద్ద అన్నదాన కార్యక్రమంనకు ఆర్థిక సహకారం అందించవలసినది గా కోరారు. ఈకార్యక్రమంలో పూజారి రవి శాస్త్రి,వలిశెట్టి శ్రీనివాసరావు, బాలు, గౌస్ తదితరులు పాల్గొన్నారు

# సినిమా స్పాట్

## రవితేజ-విశ్వక్ సేన్ సినిమా.. ఎక్కడి వరకు వచ్చిందంటే..



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ ప్రస్తుతం మంచి జోరు మీద ఉన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది దాస్ కా ధమ్కీ మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చి సూపర్ హిట్ అందుకున్న ఆయన.. ఈ చిత్రంతోనే దర్శకుడిగా, నిర్మాతగా కూడా సక్సెస్ అందుకున్నారు. అయితే ఇప్పుడాయన చేతిలో రెండు సినిమాలు ఉన్న సంగతి తెలిసిందే. అందులో ఒకటి.. రవితేజ ముళ్ళపూడి దర్శకత్వంలో చేస్తున్నారు. రామ్ తాళ్లూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని దర్శకుడు రవితేజ రూపొందిస్తున్నారు. ఆ మధ్య షూటింగ్ లో భాగంగా ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం.. ఇప్పుడు తాజాగా రెండో షెడ్యూల్ ను కూడా పూర్తి చేసుకుందట. ప్రస్తుతం ఈ విషయం టాలీవుడ్ వర్గాల నుంచి తెలిసింది. దీంతో విశ్వక్.. తన మరో సినిమాపైకి ఫోకస్ ను షిఫ్ట్ చేశారట. కృష్ణ చైతన్య దర్శకత్వంలో ఆయన గ్యాంగ్స్ ఆఫ్ గోదారి సినిమా చేస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. దాదాపు చివరి దశకు చేరుకున్న ఈ మూవీ షూటింగ్ కోసం రెడీ అవుతున్నారట. ఈ సినిమా చిత్రీకరణ కంప్లీట్ గా పూర్తవ్వగానే మళ్లీ రవితేజ సినిమా చిత్రీకరణను షురూ చేస్తారని తెలిసింది. ఇకపోతే ఈ రెండు చిత్రాల సంగతి పెక్కనపెడితే ఇప్పటివరకు నటుడిగా, నిర్మాతగా, డైరెక్టర్ గా రాణించిన విశ్వక్ సేన్ ఇప్పుడు మరో కొత్త అవతారం ఎత్తబోతున్నారు. ఆహాలో సరికొత్త గేమ్ షోతో హోస్ట్ గా రానున్నారు.


ఫ్యామిలీ ధమాకా పేరుతో ఈ షో త్వరలోనే ప్రారంభం కానుంది. ఆగస్ట్ 15న దీనికి సంబంధించిన ప్రోమోను కూడా రిలీజ్ చేయగా అభిమానులను ఆకట్టుకుంది. ఇకపోతే విశ్వక్ కెరీర్ విషయానికొస్తే.. పిట్టకథ షార్ట్ ఫిలింతో కెరీర్ ప్రారంభించిన ఆయన.. వెళ్ళిపోమాకే హీరోగా ఎంట్రీ ఇచ్చి.. ఈ నగరానికి ఏమైంది, ఫలక్ నుమా దాస్ చిత్రాలతో మాస్ కా దాస్ గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత హిట్ తో స్టార్ ఇమేజ్ సొంతం చేసుకున్నారు. పాగల్, అశోకవనంలో అర్జున కళ్యాణం, ఓరి దేవుడా, దాస్ కా ధమ్కీ వంటి చిత్రాలతో అలరించారు.

## వరుణ్ తేజ్ "మట్కా" పై లేటెస్ట్ అప్డేట్.!



మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా ఇప్పుడు పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లు చేస్తుండగా వీటిలో రీసెంట్ గా అయితే టాలెంటెడ్ దర్శకుడు "పలాస" ఫేమ్ కరుణ కుమార్ తో అనౌన్స్ చేసిన చిత్రం "మట్కా" కూడా ఒకటి. మరి ఈ చిత్రం పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా అనౌన్స్ చేయగా ఈ చిత్రంలో అయితే బాలీవుడ్ స్టార్ బ్యూటీ నోరా ఫతేహి కూడా నటిస్తున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది.అయితే లేటెస్ట్ గా నోరా పై ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇప్పుడు బయటకి వచ్చింది. దీని ప్రకారం నోరా ఫతేహి లేటెస్ట్ గా హైదరాబాద్ లో ల్యాండ్ అయ్యినట్టు తెలుస్తుంది. మరి ఇక్కడ ఈ చిత్రంలో తన లుక్ టెస్ట్ కోసం ఆమె వచ్చిందట. దీనితో ఈ న్యూస్ ఇప్పుడు బయటకి వచ్చింది. ఇక ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తుండగా జీవీ ప్రకాష్ సంగీతం అందిస్తుండగా వైరా క్రియేషన్స్ వారు అయితే నిర్మాణం వహిస్తున్నారు.


## రోలెక్స్ రేంజ్ లో హరోల్డ్ దాస్




కోలీవుడ్ సూపర్ స్టార్ విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న లియో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. కమల్ హాసన్ తో విక్రమ్ సినిమా చేసిన తర్వాత లోకేష్ కనగరాజ్ సినిమా అనగానే అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. లియో సినిమా ఆ రేంజ్ లోనే ఉంటుందని తాజాగా మరోసారి లోకేష్ కనగరాజ్ అర్జున్ సర్జా వీడియో తో చెప్పకనే చెప్పాడు. లియో సినిమాను భారీ ఎత్తున పాన్ ఇండియా రేంజ్ లో రూపొందిస్తున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ వరుసగా సర్ ప్రైజ్ లతో సినిమాపై అంచనాలు పెంచుతున్నాడు. సంజయ్ దత్ తో పాటు ఈ సినిమాలో అర్జున్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. తాజాగా అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా 40 సెకన్ల వీడియోను విడుదల చేసి సినిమాపై అంచనాలు పెంచాడు. కమల్ హాసన్ 'విక్రమ్' సినిమాలో చివర్లో వచ్చే సూర్య పాత్ర రోలెక్స్ ఏ స్థాయిలో పాపులారిటీని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

ఆ పాత్ర స్థాయి లోనే... ఆ పాత్ర మాదిరి గానే అర్జున్ పాత్ర ఉంటుందని బర్త్ డే స్పెషల్ వీడియో చూస్తూ ఉంటే అర్థం అవుతుంది. ఈ సినిమా లో అర్జున్ ను హరోల్డ్ దాస్ అనే పాత్ర లో చూపించబోతున్నారు. సినిమా లోని ప్రతి పాత్రను అద్భుతంగా చిత్రీకరించగల సత్తా ఉన్న దర్శకుడు లోకేష్ కనగరాజ్. అందుకే ఆయన హరోల్డ్ దాస్ పాత్రను కూడా అత్యంత విభిన్నంగా చూపించబోతున్నాడని ఎంట్రీ తోనే క్లారిటీ వచ్చింది. లియో సినిమా లో విజయ్ కి జోడీగా త్రిష నటిస్తున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ కార్యక్రమాల హడావుడి నేపథ్యంలో ఎప్పటికప్పుడు ఫోటోలు విడుదల చేస్తున్నారు. తాజా వీడియో వైరల్ అవ్వడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా అక్టోబర్ లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

## "దేవర" సాలిడ్ అప్డేట్ కి టీం ఫిక్స్!




యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం "దేవర" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం గ్రాండ్ యాక్షన్ ఎపిసోడ్స్ భారీ తారాగణం నడుమ తెరకెక్కుతూ ఉండగా గత కొన్ని రోజులు నుంచి అయితే ఈ సినిమా నుంచి మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ వస్తుంది అని టాక్ ఉంది. మరి ఈరోజు ఆగస్ట్ 16 ఈ చిత్రంలో నటిస్తున్న బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ బర్త్ డే కానుకగా ఓ సాలిడ్ అప్డేట్ ని అందించే ఛాన్స్ ఉందని బజ్ వచ్చింది. మరి దీనిపై అయితే ఇప్పుడు మేకర్స్ అఫీషియల్ అప్డేట్ ని లేటెస్ట్ గా అందించారు. మరి ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకి సైఫ్ అప్డేట్ రివీల్ చేస్తున్నట్టుగా ఇప్పుడు ఫిక్స్ చేశారు. మరి ఈ అప్డేట్ ఏంటో చూడాలి. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్స్ సహా యువసుధ ఆర్ట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## 'జైలర్' సాహసోపేత యాత్రలు





సూపర్ స్టార్ రజినీకాంత్ తాజాగా జైలర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సినిమాలో యాక్షన్ సన్నివేశాల్లో అదరగొట్టాడ. రజినీకాంత్ ఫ్యాన్స్ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను.. అడ్వెంచర్ సన్నివేశాలను ఎంజాయ్ చేశారు. ప్రస్తుతం రజినీకాంత్ రియల్ అడ్వెంచర్ లు చేస్తున్నాడు. జైలర్ సినిమా విడుదలకు ముందే రజినీకాంత్ హిమాలయ పర్యటకు వెళ్లిన విషయం తెల్సిందే. అందులో భాగంగా తాజాగా ఉత్తరాఖండ్ లోని ద్వారహత్ పర్వత శ్రేణిలో ఉన్న బాబా గుహ ను సందర్శించారు. అందుకోసం రెండు గంటల అసాదారణ యాత్ర ను రజినీకాంత్ కొనసాగించాడు అంటూ ఆయన సన్నిహితులు చెబుతున్నారు. మహావతార్ బాబాజీ గుహలో రజనీకాంత్ కొంత సమయం ధ్యానం చేయడం జరిగింది. సాధారణంగా రజినీకాంత్ స్థాయి వయసు వారు ఆ గుహ వద్దకు వెళ్లేందుకు డోలెలను ఆశ్రయిస్తారు. కాని ఆయన మాత్రం నడుచుకుంటూ వెళ్లారని తెలుస్తోంది. ఆయన ఈ వయసులో కూడా చాలా యాక్టివ్ గా కనిపిస్తున్నారు. సెలబ్రెటీలు ఈ వయసు లో విదేశాల్లో హాయిగా చక్కర్లు కొడుతూ ఉంటే రజినీకాంత్ మాత్రం హిమాలయాలకు ప్రశాంతత కోసం వెళ్లడం విడ్డూరంగా ఉందంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా పలు సార్లు రజినీకాంత్ హిమాలయ యాత్రలకు వెళ్లిన విషయం తెల్సిందే. ఇక జైలర్ విషయానికి వస్తే భారీ ఎత్తున వసూళ్లు నమోదు చేస్తోంది. ఈ మధ్య కాలంలో రజినీకాంత్ చేసిన ఏ ఒక్క సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద ఈ రేంజ్ లో సక్సెస్ లను అందుకోలేక పోయింది. రోబో సినిమా తర్వాత మళ్లీ ఆ స్థాయి విజయాన్ని జైలర్ సినిమా తో రజినీకాంత్ దక్కించుకున్నాడు అంటూ అభిమానులు దర్శకుడు నెల్సన్ దిలీప్ కి కృతజ్ఞతలు చెబుతున్నారు.

## విజయ్ "లియో" కి సెన్సేషనల్ టోటల్ బిజినెస్?




ఇప్పుడు సౌత్ ఇండియా సినిమా నుంచి భారీ హైప్ లో ఉన్న కొన్ని చిత్రాల్లో అయితే కోలీవుడ్ ఇళయ దళపతి విజయ్ హీరోగా త్రిష హీరోయిన్ గా దర్శకుడు లోకేష్ కనగ రాజ్ కాంబినేషన్ లో తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "లియో" కూడా ఒకటి. మరి అనౌన్ చేసిన నాటి నుంచే సెన్సేషనల్ హైప్ తెచ్చుకున్న ఈ చిత్రం అప్పుడు నుంచే కోలీవుడ్ హిస్టరీ లోనే ఓ ఆల్ టైం బిగ్గెస్ట్ బిజినెస్ చేసుకున్న సినిమాగా నిలిచింది అని టాక్ ఉంది. ఇక ఇదిలా ఉండగా ఇప్పుడు లేటెస్ట్ గా మరో టాక్ వినిపిస్తుంది. ఈ చిత్రానికి వరల్డ్ వైడ్ గా అన్ని ప్రాంతాలు సహా థియేట్రికల్ నాన్ థియేట్రికల్ బిజినెస్ హక్కులు కలిపి ఏకంగా 400 కోట్ల పై చిలుకే బిజినెస్ ని లియో రిజిస్టర్ చేసినట్టుగా కోలీవుడ్ వర్గాలు చెప్తున్నాయి. మరి ఈ నంబర్స్ ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది. ఇక ఈ భారీ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా 7 స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతి రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989